జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

మాస్టర్ కే TV
(అంబేద్కర్ TV) ఛానల్
బహుజన భావజాలంతో
అప్రతిహతంగా బహుజన మేధావులను సైతం అబ్బుర పరుస్తూ
తెలంగాణ మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో దూసుకుపోతున్న
MASTER KEY (AMBEDKAR TV) CHANNEL కు
మార్కెటింగ్ మేనేజర్ కావలెను
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
ఆసక్తిగలవారు
ఈ క్రింది నెంబర్లల్లో సంప్రదించగలరు:
6300015804, 8886911944

సంపుటి 4 | సంచిక 192 | హైదరాబాద్, మే 01 శనివారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

వందేళ్లకోసారి వచ్చే సంక్షోభం ఇది:కేంద్ర ప్రభుత్వం

న్యూఢిల్లీ,ఏప్రిల్ 30, ప్రజాపాలన ప్రతినిధి:కరోనా మహమ్మారిని వందేళ్లకోసారి వచ్చే సంక్షోభంగా అభివర్ణించింది కేంద్ర ప్రభుత్వం. శుక్రవారం కేబినెట్ సమావేశం తర్వాత కేంద్రం ఈ వ్యాఖ్యలు చేసింది. కరోనా ప్రపంచానికి పెను సవాలునే విసిరిందని, దానిని సమర్థంగా ఎదుర్కోవడానికి ప్రభుత్వంలోని అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తున్నట్లు తెలిపింది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మహమ్మారిని నియంత్రించడానికి గత 14 నెలల్లో కేంద్ర, రాష్ట్రాలు తీసుకున్న చర్యలపై చర్చించారు.క ఇప్పటికే మూడు వ్యాక్సిన్ల అత్యవసర వినియోగానికి అనుమతి ఇవ్వగా.. మరికొన్ని వ్యాక్సిన్లు వివిధ దశల్లో ఉన్నట్లు కేంద్రం ఒక ప్రకటనలో వెల్లడించింది. ఇప్పటి వరకూ ఇండియాలో తయారవుతున్న రెండు వ్యాక్సిన్ల 15 కోట్ల డోసులను వేసినట్లు తెలిపింది. మంత్రులందరూ తమ తమ ప్రాంతాల ప్రజలతో ఎప్పటికప్పుడూ టచ్‌లో ఉండాలని ఈ సందర్భంగా ప్రధాని మోదీ సూచించారు.

స్థానికంగా ఉన్న సమస్యలను వెంటనే గుర్తించి, పరిష్కరించాలని కూడా ఆయన మంత్రులను ఆదేశించారు. దేశంలో ఆరోగ్య సంరక్షణకు సంబంధించి మౌలిక వనతులను మెరుగుపరచడం, హాస్పిటల్స్ బెడ్స్‌ను పెంచడం, ఆక్సిజన్ సరఫరా, ఉత్పత్తిని పెంచడం వంటి అంశాలపై కూడా చర్చించారు. ఈ కేబినెట్ సమావేశం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగింది.

మంత్రి ఈటల ఉద్వాసనకు రంగం సిద్ధం..?

హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రజాపాలన ప్రతినిధి:రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి ఈటల రాజేందర్?ను కేబినెట్? నుంచి తప్పించేందుకు సీఎం కేసీఆర్? నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. మెదక్? జిల్లా మాసాయిపేట మండలం అచ్చంపేట శివారులో సుమారు 100 ఎకరాల భూమి అంశంలో మంత్రి ఈటలపై ఆరోపణలు వచ్చాయి. ఈ వ్యవహారంలో అప్పుడు కలెక్టర్?గా పని చేసిన ధర్మారెడ్డి పూర్తి వివరాలు, మంత్రి ఈటల ప్రమేయాన్ని సీఎం కేసీఆర్?కు నివేదించినట్లు విశ్వసనీయ సమాచారం.దాదాపు నాలుగున్నరేండ్ల కిందట ఈ వ్యవహారం జరిగినట్లు తెలుస్తోంది. కాగా ఇటీవల ఈ భూమికి ఓ రోడ్డు విషయంలో రైతులతో రాజీ కుదుంచ్చకున్నట్లు సమాచారం. ఈ విషయంపై కొంతమంది రైతులు వ్యతిరేకించడంతో ఈ వ్యవహారం బయటకు పొక్కింది. ఈ భూ వ్యవహారంలో ఈటల రాజేందర్?పై చర్యలు తీసుకుంటూ మంత్రి వర్గం నుంచి ఉద్వాసన పలికేందుకు నిర్ణయం తీసుకున్నట్లు వినికిడి. రేపో మాపో మంత్రి ఈటలను కేబినెట్ నుంచి తప్పించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు చెప్పుకుంటున్నారు.మరోవైపు మంత్రి ఈటల వ్యవహారం శుక్రవారం సాయంత్రం మీడియాలో వైరల్?గా మారింది. టీఆర్?ఎస్? పార్టీ అధికారిక ఛానల్?గా గుర్తింపు ఎలక్ట్రానిక్ మీడియా లో కూడా "ఆరోగ్య శాఖ మంత్రికి కబ్జారోగం" అంటూ ఇదే అంశాన్ని హైలెట్? చేసింది. అటు ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరించే పలు ఛానళ్లలో ఈ వార్త వదేవదే రావడం సంచలనంగా మారింది.

ముగిసిన వరంగల్ మున్సిపల్ పోలింగ్

వరంగల్,ఏప్రిల్ 30, ప్రజాపాలన ప్రతినిధి:వరంగల్ మున్సిపల్ పోలింగ్ ముగిసింది. చెదురు మదురు ఘటనలు మినహా ప్రశాంతంగా పోలింగ్ ముగిసిందని అధికారులు తెలిపారు. కరోనా కారణంగా ఈసారి పోలింగ్ శాతం తగ్గింది. 49.25% శాతం పోలింగ్ నమోదయినట్లు అధికారులు పేర్కొన్నారు. గత ఎన్నికల్లో 60.38 శాతం పోలింగ్ నమోదయింది. అయితే ఈ సారి మాత్రం కొవిడ్ నేపథ్యంలో 11శాతం పోలింగ్ తగ్గింది. ఎన్నికల నిర్వహణ కోసం 66 డివిజన్లలో మొత్తం 878 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. 357 సాధారణ పోలింగ్ కేంద్రాలు, 194 సున్నిత, 159 అతి సున్నిత, 167 అత్యంత సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించి ఆ మేరకు అధికారులు బందోబస్తు చర్యలు చేపట్టారు. మొత్తం 3,700 మంది పోలీసు సిబ్బంది ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నారు. ప్రతీ పోలింగ్ కేంద్రంలో సరాసరి 800 మంది ఓటర్లు ఉండేలా విభజించారు. 46 పోలింగ్ కేంద్రాల్లో లైవ్ వెబ్‌కాస్టింగ్, 561 కేంద్రాల్లో సీసీ కెమెరాలతో రికార్డింగ్, మిగతా కేంద్రాల్లో వీడియోగ్రాఫర్ల ద్వారా రికార్డింగ్ చేసేలా చర్యలు తీసుకున్నారు. పోలింగ్ కేంద్రాల్లో షామియానాలు, దివ్యాంగులు, వృద్ధులను దృష్టిలో పెట్టకొని వీల్‌చైర్లు, ర్యాంప్‌లను నిర్మించారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన షర్మిల

హైదరాబాద్,ఏప్రిల్ 30, ప్రజాపాలన ప్రతినిధి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై వైఎస్ షర్మిల తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సిగ్గు లేదని ధ్వజమెత్తారు. కరోనా టెస్టులు లేవు. ఆస్పత్రుల్లో బెడ్లు లేవు. పట్టించుకొనే డాక్టర్లు లేరు. ఊపిరి నిలిపే ఆక్సిజన్ లేదు. వ్యాక్సిన్ లేదు.. కరోనాను ఆరోగ్యశ్రీలో చేర్చే ఆలోచనే లేదు. కరోనా రోగులపై కనికరం లేదు" అని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ట్విట్టర్‌లో షర్మిల మండిపడ్డారు. అంతకుముందు గవర్నర్ తమిళసైకు వైఎస్ షర్మిల టీం లేఖ రాసింది. కరోనా వైద్యాన్ని ఆరోగ్యశ్రీలో చేర్చేలా చూడాలని గవర్నర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా షర్మిల టీ మెంబర్ ఇందిరాశోభన్ మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వాస్పత్రుల్లో బెడ్లు దొరకని పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లే స్థోమత పేదలకు లేదని, ఆరోగ్యశ్రీలో చేర్చితే పేదవారికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కరోనాతో చనిపోతున్న జర్నలిస్ట్‌లకు 50 లక్షల బీమా ఇవ్వాలని ఇందిరాశోభన్ డిమాండ్ చేశారు.

రాత్రి కర్ఫ్యూ పొడగింపు

హైదరాబాద్,ఏప్రిల్ 30, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణలో ప్రస్తుతం అమల్లో ఉన్న రాత్రి కర్ఫ్యూను రాష్ట్ర ప్రభుత్వం మరో వారం పొడిగించింది. మే 8 ఉదయం 5 గంటల వరకు రాత్రి కర్ఫ్యూని పొడిగిస్తున్నట్లు ప్రకటించింది. కరోనా ఉద్ధృతి దృష్ట్యా ఈ నెల 20వ తేదీ నుంచి రాష్ట్రంలో రాత్రిపూట కర్ఫ్యూ విధించింది. అది శనివారం ఉదయం 5 గంటలకు ముగియనుంది. ప్రస్తుతం కేసుల సంఖ్య మరింత పెరిగినందున మరికొన్ని రోజులు కర్ఫ్యూ కొనసాగించాలనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తం అవుతోంది. బుధవారం హోంమంత్రి మహమూద్ అలీ సైతం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించి రాష్ట్రంలోని పరిస్థితులు తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) సోమేశ్‌కుమార్ కర్ఫ్యూ పొడిగింపు ఉత్తర్వులు జారీ చేశారు. ఆదేశాలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలను సీఎస్ ఆదేశించారు.రాష్ట్రంలో కరోనా పరిస్థితులపై ఇవాళ హైకోర్టులో విచారణ జరిగింది. రాత్రి కర్ఫ్యూ తర్వాత కరోనా కట్టడి చర్యలు వెల్లడించకపోవడంపై న్యాయస్థానం అసహనం వ్యక్తం చేసింది. దీనిపై పూర్తి వివరాలు తెలపాలని అడ్వొకేట్ జనరల్‌ను కోర్టు ఆదేశించింది. (మిగతా 2లో...)

నిప్పులాంటి వాడిని..

- తనపై దుష్ప్రచారం చేశారు, కట్టుకథలు అల్లారు
- ఉన్నతాధికారులు, సిట్టింగ్ జడ్జితో కూడా కమిటీ వేసుకోవచ్చు
- తప్పు చేసి ఉంటే ఏ శిక్షకైనా సిద్ధమే పదవుల కోసం లొంగిపోను.
- నా ఆత్మ గౌరవం కంటే ఈ పదవి గొప్పది కాదు
- 20 ఏళ్లలో ఏనాడూ తప్పు చేయలేదు భూ కబ్జా ఆరోపణలపై మంత్రి ఈటల రాజేందర్ పైర్

హైదరాబాద్,ఏప్రిల్ 30, ప్రజాపాలన ప్రతినిధి:తన మొత్తం రాజకీయ చరిత్ర, ఆస్తులపై విచారణ జరిపించుకోవాలని మంత్రి ఈటల రాజేందర్ ప్రభుత్వానికి సవాలు విసిరారు. తాను తప్పు చేసి ఉంటే ఏ శిక్షకైనా సిద్ధమేనని, సన్యాసం కూడా పుచ్చుకుంటానని అన్నారు. "ఉన్నతాధికారులు, సిట్టింగ్ జడ్జితో కూడా కమిటీ వేసుకోవచ్చు. ఈ ప్రభుత్వం నుంచి 5 పైసలు కూడా తీసుకోలే. నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తా. ఈ చిల్లర రాజకీయాలకు ఈటల రాజేందర్ లొంగిపోడు. ఆస్తులు, పదవుల కోసం నేను లొంగిపోను. నా ఆత్మ గౌరవం కంటే ఈ పదవి గొప్పది కాదు. 20 ఏళ్లలో ఏనాడూ తప్పు చేయలేదు. సీఎం ఈ విషయంలో పూర్తి స్థాయిలో విచారణ జరిపి సమాజాని కి నిజాలు చూపించాలి." అని ఈటల అన్నారు.తనపై వచ్చిన భూ కబ్జా ఆరోపణలపై మంత్రి (మిగతా 2లో...)

Jaibheem
పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి
www.ambedkarrajaneethi.com
ఆధ్వర్యంలో,
బుద్ధ జయంతి రోజున
"జీవిత సాఫల్య పురస్కారాలు"
ఇవ్వడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది.
ఈ అవార్డును 65 సంవత్సరాల పైబడి, ప్రజలతో మమేకమై బహుజన సమస్యల మీద పోరాడిన అభ్యుదయవాదులు, కాపు, బలిజ ,బీసీలు, ఎస్సీలు ఎస్టీలు ,ముస్లిమ్స్,క్రిస్టియన్స్ Bhuddhists వర్గాలకు సంబంధించిన వ్యక్తులకు ఇవ్వటానికి నిర్ణయించి,ఈ దిగువ తెలిపిన వారిని కమిటీగా నియమించడం జరిగింది.
నిశాంత్ బహుజన
CWC,& Cine Director
73963229862
నేరెళ్ల కోటేశ్వరరావు బహుజన
CWC & Director
SnehaTV and AmbedkarTV
94400538583
ఆరేపల్లి రాజేంద్ర బహుజన
CWC, and Director Co-ordination
AmbedkarTV
9440918371
మీకు తెలిసిన ఆయా వర్గాల్లోని అర్హులైన వారి వివరాలు కమిటీకి 7-5 -21 తారీకు లోపు పంపించవలసినదిగా కోరుచున్నాను
కటికల శివ భాగ్య రావు బహుజన
నేషనల్ కన్వీనర్
పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి
జై పూలే
జై భీమ్
జై భారత్

ప్రైవేటుకు కాసులు కురిపిస్తున్న కరోనా

- కరోనా పేషెంట్లను దోచుకుంటున్న ప్రైవేట్ ఆస్పత్రులు
- ఒక్కరోజు బెడ్ చార్జీ 25000, వైద్యానికి అదనంగా వసూళ్లు
- మహారాష్ట్ర నుంచి వరదలా వస్తున్న రోగులు, రోగి బందువుద్వారా జిల్లా కేంద్రంలో వ్యాప్తి చెందుతున్న వైరస్

డాక్టర్ : హలో చెప్పు బ్రదర్. మీకు కరోనా కలిసి వచ్చినట్లు ఉంది. పోన్ చెసినట్టు ఉన్నావ్.

డాక్టర్ స్నేహితుడు : ఒకే ఒకే ఎవ్రీథింగ్ పైన్.. పోయిన సారి మా డాక్టర్ లు బయపడి కరోనా వైద్యం చేయలేదు. అంత నష్టమే కదా. స్టాప్ కు కూర్చొబెట్టి జీతాలు ఇచ్చాం. ఈ సారీ లోటు పూడ్చుకోవాలి.

డాక్టర్: నెను హాస్పిటల్ పెట్టి నపుడు ఒక ఏమ్ పెట్టుకున్న కనీసం పదికోట్లు సంపాదించుకుని వెళ్ళి పోవాలని. నేను ధైర్యం చేసి పోయిన సారి కోవిడ్ ఆసుపత్రి గా మార్చడం తో ఆరు నెలలలోనే కళ నెరవేరింది. థాంక్స్ కరోనా..

డాక్టర్ స్నేహితుడు: ముందు బయపడ్డా నిన్ను చూసే ధైర్యం వచ్చింది. ఇప్పుడు ఓకె మాకు కొంచెం సపోర్ట్ చేయు.. నేను బ్రతకాలికదా..!

డాక్టర్ : ఒకే తప్పకుండా . నా హేల్ప్ ఎప్పుడూ ఉంటుంది..బాయ్ ఉంటామరి.

మంచిర్యల జిల్లా కెంద్రంలో ఇద్దరు వైధ్యుల మద్య జరిగిన పోన్ సంబాషన. ఒక పేషెంట్ తాలుకు వివరాలు తెలుసుకోవడానికి వెళ్ళనపుడు అనుకోకుడా విన్న సంబాషన .



మంచిర్యల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్29, ప్రజాపాలన :మానవ సేవకు నా జీవితం అంకితం చేస్తాను. ఎటువంటి పరిస్థితుల్లోనూ నా వైద్య పరిజ్ఞానాన్ని అమానుష పద్ధతిలో ఉపయోగించను. మానవ ప్రాణానికి అత్యంత గౌరవం ఇస్తాను. నా పేషెంట్ ఆరోగ్యమే నా తొలి ప్రాధాన్యత. ఇది వైద్య వృత్తిని ప్రారంభించే ముందు ప్రతి డాక్టరు చేసే ప్రమాణాలు. కానీ నేడు వాటిని గాలికి వదిలేసే గాలి డాక్టర్ లు ఎక్కువైనారు. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని కాపాడుతారని ఆసుపత్రికి వెళ్లితే..ఆ బలహీనతను క్యాష్ చేసుకోని కోట్లకు కోట్లు సొమ్ము చేసుకుంటు న్నారు. ప్రాణాలు పోయడం మాట అటుంచుతే ఉన్న ప్రాణాలు పోకుడా చూడాలని వేడుకునే పరిస్థితి ఏర్పడింది. ప్రైవేట్ , కార్పొరేట్ వైద్యులు అంతా ఆలాంటి వారని కాదు కానీ కొందరి మూలంగా వైద్య వృత్తి కే మచ్చ తెస్తున్నారు.

రెండో దశ దోపిడీ

ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో రెండో దశ దోపిడీ తీవ్రత మొదలైంది. కరోనా వైరస్ బాధితులు ఆసుపత్రుల్లో ఉన్న రోజులను బట్టి ఫీజులు గుంజుతు న్నాయి. కొన్నిచోట్ల డెబిట్/క్రెడిట్ కార్డులతో కాకుండా నగదు మాత్రమే ఇవ్వాలంటున్నారు. జిల్లాల్లోని పలు ఆసుపత్రుల ఆగడాలను అరికట్టలేక.. అధికారులు మౌనం దాలుస్తున్నారు. బాధితుల ఫిర్యాదుల మేరకు చర్యలు తీసుకోబోతే.. ప్రజాప్రతినిధుల నుంచి ఒత్తిడి రావడంతో ఆగిపోతున్నారనే వినికిడి. అదేవిధంగా ప్రైవేటు ఆసుపత్రి వర్గాలు సిండికేట్ అయ్యి వారికి సహకరించే అన్ని మార్గాల వారిని మామూల్లతో మచ్చిక చేసుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో ఫీజుల దోపిడీకి అదుపు లేకుండా పోతోంది.

మధ్యతరగతి కుటుంబాలు అప్పులపాలు అవుతున్నాయి. కేసులు పెరిగేకొద్దీ... ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రులకు గిరాకీ పెరుగుతోంది. ప్రభుత్వాసుపత్రుల్లో చికిత్స ఇష్టం లేనివారు మంచి వైద్యం అందుతుందని ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రులవైపు మొగ్గుచూపుతున్నారు. 'కార్పొరేట్, ప్రైవేటు ఆసుపత్రుల్లో పరిమితంగానే కరోనా చికిత్స అందుబాటులో ఉంది. అయినా తమకు ఫలానా ప్రైవేటు ఆసుపత్రిలోనే పడక కావాలని కొందరు పట్టుబడుతున్నారు. దీనివల్ల ఆసుపత్రులకూ డిమాండ్ వస్తోంది' అని ఓ సీనియర్ అధికారి పేర్కొన్నారు.

ఎంబీబీఎస్‌ల తోనే వైద్యం...!

కొవిడ్ చికిత్సలో జనరల్ ఫిజిషియన్/వల్మనాలజిస్టు మత్తుమందు వైద్యులు కీలకం. వెంటిలేటర్ అమర్చాలంటే.. మత్తుమందు వైద్యనిపుణులు అవసరం. ప్రైవేటు ఆసుపత్రులు వీరిని నియమిస్తున్నాయా.. లేవా? అన్నది తెలియదు. ఎంబీబీఎస్ పూర్తిచేసిన వారిని డ్యూటీ డాక్టర్లుగా పేర్కొంటూ వారికి విధులు అప్పగిస్తున్నాయనే ఆరోపనలు ఉన్నాయి. వీరికి నెలకు ప్రస్తుత పరిస్థితుల్లో రూ.75వేల వరకు చెల్లిస్తున్నాయి. నర్సులు, ఇతర సిబ్బందికి ఇంతకుముందు నెలకు రూ.20వేలు ఇస్తే ఇప్పుడు మరో రూ.10వేలు ఇస్తున్నాయని సమాచారం. ఈ భారమంతా రోగులపైనే పడుతోంది. కేసు సీరియస్ అయితే... హడావుడి చేసి, మరో ఆసుపత్రికి వెళ్లాలని చెబుతున్నారు. ఒక్కోసారి ఫీజు మొత్తం వసూలుచేశాకే సీరియస్ అయిన విషయాన్ని చెబుతున్నాయి.

వైద్య వివరాలు చెప్పరు...

ఎన్ని రోజులపాటు చికిత్స అందిస్తారు? ఏయే మందులు వాడుతారు? వైద్యులు ఎప్పుడెప్పుడు వస్తున్నారో... కూడా బాధితులకు తెలియడంలేదు. రోగి పరిస్థితి ఎలా ఉన్నా.. వైద్యులు, సిబ్బంది ధరించే పీపీఈ కిట్ల నుంచి, మందులు, గది, ఆక్సిజన్, వెంటిలేటర్ ఇలా అన్నింటికీ భారీగా వసూలు చేస్తున్నాయి. కిందటేడాది వైద్యులు పీపీఈ కిట్లు ధరించి బాధితులకు చికిత్స అందించారు. ఇప్పుడు వాటి వాడకం తగ్గింది. మాస్కులు మాత్రం ధరిస్తున్నారు. పలు ఆసుపత్రుల్లో వైద్యులు దూరం నుంచే బాధితులను ఏవైనా సమస్యలు ఉన్నాయా? అని అడుగుతున్నారు. వారు పూర్తిగా చెప్పకుండానే నర్సులకు సూచనలు ఇచ్చేసి, వెళ్లిపోతున్నారు. రక్తపోటు, మధుమేహం, ఇతర దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నా... వాటి గురించి వైద్యులు అడగట్లేదని, మొక్కుబడిగా మందులు రాసేసి వెళ్లిపోతున్నారని వైరస్ బాధితుడొకరు వాపోయారు. అందించిన చికిత్స పూర్తి వివరాలతో డిశ్చార్జి సమ్మరీ ఉండట్లేదు.

రెమ్‌డెసివిర్ ఇస్తున్నారో.. లేదో తెలియదు

చికిత్సలో కీలకంగా ఉన్న రెమ్‌డెసివిర్ ఇంజక్షన్ రోగులకు ఇస్తున్నారో.. లేదో తెలియడంలేదు. వ్యాధి తీవ్రతను బట్టి 5 సార్లు ఇంజెక్షన్లు ఇవ్వాలి. ఒక్క ఇంజక్షన్ కు రూ.3490.ఉండగ రూ. 25000 నుంచి రూ.30000 వేల వరకు తీసుకుంటున్నట్లు సమాచారం. ఈ సూదిమందు ఇవ్వకుండానే జరిగిన వసూళ్ల దందాలు పలు ప్రాంతాల్లో జరిగిన ట్లు సోషల్ మీడియాలో వెలుగులోకి వచ్చిన సంఘటనలు కరోనా రోగులను బ్రతికుండగానే చంపేస్తున్నాయి.

ఫిర్యాదుచేస్తే చర్యలు తీసుకుంటాం

కరోనా చికిత్సకు ఆసుపత్రులు అధిక ఛార్జీలు వసూలు చేయడం దపై తమకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినా.. లేదా 104కు ఫోన్ చేసినా తగిన చర్యలు తీసుకుంటామని వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు తెలిపారు.

ప్రజలందరికీ ఉచితంగా వ్యాక్సిన్ అందించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్

లక్షెట్టిపేట, ఏప్రిల్29, ప్రజాపాలన :దేశంలో ని ప్రజలందరికీ ఉచితంగా వ్యాక్సిన్ అందించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆలిండియా కమిటీ పిలుపుమేరకు ఎస్ఎఫ్ఐ-డివైఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో గురువారం లక్షెట్టిపేట పట్టణ కేంద్రంలోని విశ్రాంతి భవనం ఆవరణలో ఫ్లకార్డులు ప్రదర్శన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ..దేశవ్యాప్తంగా కరోన సెకండ్ వెవ్ చాలా తీవ్రంగా వ్యాపిస్తుందని ,.ప్రజలందరూ కరోణ బారినపడి ఇబ్బందులు పడుతున్నరని అన్నారు.. సరిగ్గా వైద్యం అందక మరికొంత మంది చనిపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.దేశంలోని ప్రజలందరికీ ఉచితంగా వ్యాక్సిన్ ఇవ్వాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం పైన ఉందని పేర్కొన్నారు. ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం వ్యాక్సిన్ పంపిణీ పై స్పష్టత ఇవ్వలేదని విమర్శించారు. దీంతో ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలు ప్రజలను కరోన టెస్ట్ అంటు వేలల్లో డబ్బులు వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రైవేటు ఆసుపత్రుల అరాచకాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. కరోన బారిన పడినటువంటి పేద ప్రజలు కనీసం నిత్యవసర వస్తువులు కొనుక్కోలేని స్థితిలో ఉన్నారు. వారికి నిత్యవసర వస్తువులు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల నాయకులు మహేష్ ,వెంకటేష్ ,భానుచందర్, సురేష్ పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజల ప్రాణాల కన్నా తెలంగాణ ముఖ్యమంత్రి కి ఎన్నికలే ముఖ్యమా...

- జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిడిశెట్టి రాజు

సిద్దిపేట జిల్లా: ఏప్రిల్30, (గజ్వేల్ నియోజకవర్గం/ పట్టణంలో) ప్రపంచాన్ని వణికిస్తున్న కరోనా కు ప్రజలు తమ ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్న తరుణంలో ప్రజల ప్రాణాలను గురించి ఆలోచించ కుండా ఎలక్షన్ లకు ముందుకు సాగుతున్న తెలంగాణ సీఎం కేసీఆర్ కు ప్రజల ప్రాణాల కంటే ఎలక్షన్లే ముఖ్యమైనవా అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిడిశెట్టి రాజు ప్రశ్నించారు. కరోనా తో తెలంగాణ రాష్ట్రం వల్లకాడుగా మారుతున్న అపత్కాలంలో కనీసం కేసీఆర్ ప్రజలకు భరోసా ఇచ్చేది పోయి వారి ఎమ్మెల్యేలను, మంత్రులను ఎలక్షన్ ల చుట్టూ తింపుతూ ప్రచారాలకు పంపుతున్నారనీ.. ప్రజల ప్రాణాలు కాపాడాల్సిన ప్రభుత్వ మే విచ్చలవిడిగా ఎలక్షన్ లో ప్రచారం చేస్తూ కరోనా వైరస్ ను ఎక్కువ వ్యాప్తి చెందేలా చేస్తున్నారని ఇలాగైతే ప్రజల ను కాపాడేది ఎవరని ప్రశ్నించారు. మొదటి దశలో కరోనా విజృంభిస్తుంటే కేసీఆర్ సచివాలయం కూల్చివేసే పనిలో నిమగ్నమయ్యారని, రెండో దశలో కరోనా చాలా భయంకరంగా విజృంభిస్తుంటే ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని తీవ్ర ఆవేదన వ్యక్తంచేశారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ప్రాణాలకు భరోసా ఎక్కడ ఇస్తుందని, గత అసెంబ్లీ సమావేశాలల్లో కరోనా ను ఆరోగ్య శ్రీ లో చేరుస్తామని ఎక్కడ ప్రస్తావించ లేదు అని, ఆంధ్రప్రదేశ్ లో కరోనా ట్రీట్మెంట్ ను ఆరోగ్యశ్రీ లో చేర్చారని గుర్తు చేశారు. టీఆరెస్ ప్రభుత్వం కరోనా ను ఆరోగ్యశ్రీ లో చేర్చకుండా పేద మధ్యతరగతి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతోందని మండిపడ్డారు. ప్రజాప్రతినిధుల కు కరోనా సోకితే మాత్రం ప్రయివేటు కార్పొరేట్ ఆసుపత్రులు... ప్రజలకు మాత్రం ఎలాంటి పూర్తి స్థాయి వసతులు లేని ప్రభుత్వ ఆసుపత్రులా...?ప్రజాప్రతినిధులు ప్రయివేటు కార్పొరేట్ ఆస్పత్రిలో చికిత్స తీసుకున్నారని తెలిసి ప్రభుత్వంపై ప్రజలకు భరోసా తగ్గి ఇంకా భయాందోళనకు గురవుతున్నారని అన్నారు. కరోనా సోకిన ప్రజలు ట్రీట్మెంట్ కోసం ప్రయివేటు హాస్పిటల్ లో చేరి జనం తమ తమ ఆస్తులు అమ్ముకుంటున్నారని... అప్పులు చేసుకుంటున్నారని అయిన వట్టించుకునే నాధుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తంచేశారు.అదేవిధంగా అనేక పేద మధ్యతరగతి కుటుంబాలు రోడ్డున పడ్డాయని కంట కన్నీరు పెట్టారు. తరువాత ఆయన కోపాద్రిక్తులౌతూ తెలంగాణ రాష్ట్ర

ప్రభుత్వం వెంటనే కరోనా ను ఆరోగ్య శ్రీ లో చేర్పించి ప్రజల ప్రాణాలు కాపాడాలని రాష్ట్ర ప్రజలకు ఆరోగ్యం పట్ల భరోసా కల్పించాలని... ప్రభుత్వ ఆసుపత్రిల్లో పూర్తి స్థాయి మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాలని...ఒక రోగి ఆసుపత్రికి వెళ్లి మెరుగైన చికిత్సను పొంది తిరిగి ఆరోగ్య వంతుడిగా మారి ఇంటికి సంతోషంగా తిరిగి వచ్చే వాతావరణమును...వసతులను కల్పించాలని రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రాత్రి కర్ఫ్యూ పొడగింపు

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వం చెప్పకపోతే తామే ఆదేశాలిస్తామని న్యాయస్థానం హెచ్చరించింది. హైకోర్టులో విచారణ జరిగిన కొన్ని గంటల వ్యవధిలోనే కర్ఫ్యూని పొడిగిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు ఇదే విషయాన్ని హైకోర్టుకు తెలిపింది.రాష్ట్రంలో ఇంకా ఏమైనా ఎన్నికలు జరగాల్సి ఉన్నాయా? హైకోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించగా.. ఎలాంటి ఎన్నికలు లేవని అడ్వొకేట్ జనరల్ సమాధానం ఇచ్చారు. ఎన్నికలు పెట్టి ప్రజలను ఆశ్చర్యపరచొద్దని వ్యాఖ్యానించింది. ప్రభుత్వ ఉత్తర్వులను పరిగణనలోకి తీసుకున్న ఉన్నత న్యాయస్థానం విచారణను మే 5వ తేదీకి వాయిదా వేసింది.

సినిమా ప్రదర్శనలపై..

రాష్ట్ర ప్రభుత్వం నైట్ కర్ఫ్యూని పొడిగించిన నేపథ్యంలో థియేటర్లలో సినిమా ప్రదర్శనలపై ఆంక్షలను రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది. మే 8వ తేదీ వరకు ఆంక్షలు పొడిగిస్తూ హెూంశాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

నిప్పులాంటి వాడిని..

(మొదటిపేజీ తరువాయి)

ఈటల రాజేందర్ శుక్రవారం హైదరాబాద్‌లో స్పందించారు. ఆ ఆరోపణలపై వివరణ ఇచ్చారు. పౌల్ట్రీకి ల్యాండ్ ఎక్కువగా కావాలని, విస్తరణ కోసం పరిశ్రమల శాఖకు అప్పట్లో లేఖ రాశానని వివరించారు. కెనరా బ్యాంకు ద్వారా తన పరిశ్రమ విస్తరణ కోసం రూ.వంద కోట్ల రుణం తీసుకున్నట్లు వివరించారు. అది వ్యవసాయ భూమి కాదని, రైతులు స్వచ్ఛందంగా సరెండర్ చేస్తే, ఇండస్ట్రియల్ కార్పొరేషన్ ద్వారా ఇవ్వొచ్చని చెప్పారని అన్నారు. ముందస్తు ప్రణాళికతో తనపై దుష్ప్రచారం చేశారని, కట్టుకథలు అల్లారని ఆరోపించారు. ఒక ఎకరం కూడా తన స్వాధీనంలో లేదన్నారు. తనపై వచ్చిన ఆరోపణలకు రాజీనామా చేస్తారా అని ఓ విలేకరి ప్రశ్నించగా.. ఈ విచారణ తేలాక ఆలోచిస్తానని మంత్రి సమాధానం ఇచ్చారు."1986లో పెట్టిన కోళ్ల ఫారాన్నే ఇప్పటికీ అదే నడుపుతున్నాం. కేసీఆర్ ఆ నాడు నన్ను బంజారాహిల్స్‌లో భూమి కొనుక్కొని ఇల్లు కొనుక్కోమన్నారు. 2,100 గజాలు కొన్నా. ఆ భూమి కిరికిరిలో ఉంటే శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి గారు మద్దతు ఇచ్చారు. కానీ సఫలం కాలేదు. ఇప్పటికీ కూడా నాకు ఆ భూమి చెందలేదు. 2007లో అప్పుడు 5 కోట్ల పెట్టుబడి పెట్టా. ఈటల రాజేందర్ భూమి కోల్పోయినా పర్వాలేదు కానీ, ఆత్మను అమ్ముకోడు." అని ఈటల వివరణ ఇచ్చారు.

మే నుండి 18 సం॥ వారికి వ్యాక్సిన్ ప్రారంబం కానున్న దృష్ట్యా వ్యాక్సిన్ కేంద్రాల వద్ద బారులు తీరిన 45 సం॥ పై బడినవారు

మందమర్రి ఏప్రిల్ 30 ప్రజాపాలన ప్రతినిది: మందమర్రి మండలంలో వ్యాక్సిన్ కేంద్రాల వద్ద ఉదయం 8గంటలనుండే పెద్ద ఎత్తున వ్యాక్సిన్ వేయించుకోవడానికి ప్రజలు బారులు తీరారు. మే 1నుండి 18 సంవత్సరాల వారికి వ్యాక్సిన్ ప్రారంబం కానున్న దృష్ట్యా వ్యాక్సిన్ కేంద్రాల వద్ద పెద్ద ఎత్తున వ్యాక్సిన్ వేయించు కోవడానికి ప్రజలు తరలి వచ్చారు. అదే విదంగా కరోనా వ్యాది టెష్టుల కోసం సైతం ప్రజలు బారులు తీరడం గమనార్హం. ఆశుపత్రి ప్రాంగణం మొత్తం వ్యాక్సిన్ కోసం వచ్చిన వారితో , టెష్టుల కోసం వచ్చిన వారితో నిండిపోయింది. దీనితో అక్కడి వాతావరణం భయనకంగా తయారయింది. గాలి ద్వారా కూడా కరోనా సంక్రమిస్తుందని తెలియడంతో ప్రజలు భయబ్రాంతులకు గురి అవుతున్నారు. ఆశుపత్రి సిబ్బంది మాత్రం ఎంత మంది వచ్చినా వ్యాక్సిన్ ఉన్నంత వరకు వారి సేవలు అందిస్తున్నారు. కరోనా టెష్టులను సైతం ప్రాణాలకు సైతం తెగించి టెష్టులు చేయడం గమనార్హం. వ్యాక్సిన్ వేయించు కున్న వారికి జ్వరం టాబ్‌లెట్స్ ఇచ్చి 30 నిమిషాలు వారిని ఆశుపత్రిలో నే అబ్జర్వేషన్ కొసం ఉంచి తరువాత వారిని ఇళ్ళకు పంపుతున్నారు.

మిషన్ భగీరథ పైపులైను హద్దులపై అపోహలు వద్దు:ఫారెస్ట్ రేంజర్ రమేష్

ప్రజాపాలన, క్యాతనపల్లి, 30 ఏప్రిల్ :పురపాలక సంఘంలో మిషన్ భగీరథ పైపులైను వెంట అటవీ అధికారులు ఏర్పరుస్తున్న హద్దులపై అపోహలు వద్దని రేంజ్ అటవీ అధికారి సిద్దబోయిన రమేష్ స్పష్టం చేశారు. శుక్రవారం రేంజ్ అధికారిని సంప్రదించగా మిషన్ భగీరథకు సంబంధించిన అధికారులు హద్దులు ఏర్పాటు చేయాలని కోరడంతో ఆరు కిలోమీటర్ల వరకు పైపుల గుండా పిల్లర్స్ ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పిల్లర్స్ ఏర్పాటు అనంతరం సంబంధిత భూములను అటవీ అధికారులు తీసుకుంటారనే అపోహలను నమ్మవద్దు అని సూచించారు. ఏరియా ఆసుపత్రి నుండి రామాలయం వరకు రాజీవ్ చౌక్, ప్రొఫెసర్ జయశంకర్ చౌరస్తా, రైల్వేస్టేషన్ రోడ్డు నుండి రామాలయం వరకు మిషన్ భగీరథ పైపులైను ప్రధాన రహదారి గుండా ఆరు అడుగుల పిల్లరు రెండు అడుగులు లోపలికి, నాలుగు అడుగులు పైకి ఉంటుందని అన్నారు. 20 మీటర్లకు ఒకటి చొప్పున మొత్తం 300 చిన్న, పెద్ద పిల్లర్లు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. మిషన్ భగీరథ అధికారులు వ్యయాన్ని అటవీ అధికారులకు డిపాజిట్ చేసినట్లు తెలియజేశారు. పట్టణ ప్రజలు వదంతులను నమ్మవద్దని అన్నారు.

మాజీ మార్కెట్ చైర్మన్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎంపీ

వలిగొండ ఏప్రిల్ 30, ప్రజాపాలన ప్రతినిధి:మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు,మాజీ మార్కెట్ చైర్మన్ మారగొని జంగాలు గౌడ్ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను శుక్రవారం భువనగిరి మాజీ పార్లమెంటు సభ్యులు బూర నర్సయ్య గౌడ్ పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వంగాల వెంకన్న గౌడ్,మాజీ జడ్పీటీసీ మొగుళ్ళ శ్రీనివాస్ గౌడ్,టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు డేగల పాండు యాదవ్ నాయకులు మట్ట ధనుంజయ్,మామిల్ల రత్నయ్య,అయిటిపాముల సత్యనారాయణ,అయిటిపాముల రవీంద్ర,అయిటిపాముల ప్రభాకర్,ఎక్కలదేవి శ్రీనివాస్,మహ్మద్ జావేద్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ల డిప్యుటేషన్ ను వెంటనే రద్దు చేయాలి:సిపిఎం

వలిగొండఏప్రిల్ 30, ప్రజాపాలన ప్రతినిధి:మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసే ఇరువురు డాక్టర్లు కిరణ్ కుమార్,సుమలత ను అక్రమంగా హైదరాబాదుకు డిప్యూటేషన్ పంపడానికి నిరసనగా సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో డిప్యూటేషన్ కాపీలను స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు శుక్రవారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి కూర శ్రీనివాస్ గర్దాస్ నర్సింహా లు మాట్లాడుతూ మండలంలో క్లిష్టమైన కరోనా ఈ పరిస్థితుల్లో మండల ప్రజలు పట్టణ ప్రజలు ఇబ్బందులు పడుతున్న తరుణంలో సిబ్బందిని డాక్టర్లను పెంచాల్సింది పోయి మండలంలో ఉన్న డాక్టర్లను డిప్యుటేషన్పై పంపడం దారుణమన్నారు. వెంటనే డిప్యూటేషన్ రద్దు చేయాలని లేనియెడల ప్రజలందరిని సమీకరించి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ధ్యానబోయిన యాదగిరి,వేముల లక్ష్మయ్య,ప్రజలు పాల్గొన్నారు.

కరోనా వ్యాక్సిన్ టీకా తీసుకున్న జడ్.పి.టి.సి బి.సుధారాణి

వెల్గటూర్, ఏప్రిల్ 30 (ప్రజాపాలన ప్రతినిధి) : వెల్గటూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం రోజు వెల్గటూర్ జెడ్.పి.టి.సి. బి. సుధారాణి రామస్వామి కరొనా నాటికాను వేయించుకున్నారు. వెల్గటూర్ ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా మండలములోని తాళ్ల కొత్తపేట గ్రామములో సర్పంచ్ ద్యావనపల్లి లక్ష్మీ ఎల్లయ్య ఆధ్వర్యములో వెల్గటూర్ ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ రమేష్ కరోనా టీకా ప్రత్యేక శిబిరం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ధర్మాజీ సతీష్, కార్యదర్శి మహేందర్ నరేష్, ఏటుకూరి సతీష్ ఏ.ఎన్.ఎన్. టి. లక్ష్మి పాలకవర్గ సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.

సిసి రోడ్ల పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్

జిన్నారం,ఏప్రిల్ 30, ప్రజాపాలన ప్రతినిధి:ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణలోని ప్రతి గ్రామం అభివృద్ధి పథంలో పయనించేందుకు వెళ్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయము మండల పరిధిలోని మాదారం గ్రామపంచాయతీ మధిర గ్రామమైన దుబ్బ గుంటలో ఐదు లక్షల రూపాయల జిల్లా పరిషత్ నిధులతో ఏర్పాటు చేయనున్న సి సి రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం మాదారం నుండి మంత్రి కుంట వరకు చేపడుతున్న ప్రధానమంత్రి సడక్ యోజన రోడ్డు పనులను పరిశీలించారు. ఈ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పల్లె ప్రగతి అనే వినూత్న కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామ పంచాయతీకి ట్రాక్టర్, ట్రాలీ, వాటర్ ట్యాంకర్ అందించడంతోపాటు వైకుంఠ ధామాలు, పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నూతనంగా ఏర్పడిన గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పంచాయితీ అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి పనుల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

55 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి

బాలపూర్:(ప్రతినిధి) ప్రజాపాలన : కరోనా మహమ్మారి జాగ్రత్తలు పాటిస్తూ, ప్రతి ఒక్కరు వ్యాక్సిన్ వేసుకోవాలి, వేయించాలి అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి పేర్కొన్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుర్రం గూడా 6వ డివిజన్ కార్పొరేటర్ దడిగ శంకర్ ఆధ్వర్యంలో 55 లక్షల వ్యయంతో పలు కాలనీలు అభివృద్ధి పనులకు శుక్రవారంనాడు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తో పాటు కలిసి మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేషన్ కార్పొరేటర్లు శంకుస్థాపన చేశారు. బృందావన్ కాలనీ లో వరద నీటి పైప్ లైన్ పనులకు 14 లక్షల వ్యయంతో, గుర్రంగూడ గ్రామం నుండి బాలాజీ హోమ్స్ వరకు 32 లక్షల వ్యయంతో బీటి రోడ్డు పనులు, అదేవిధంగా కృష్ణా నగర్ కాలనీలో వరద నీటి పైప్ లైన్ పనులకు 9 లక్షల వ్యయంతో శుక్రవారంనాడు మొదలుపెట్టారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ..... కరోనా మహమ్మారి లోను సంక్షేమ అభివృద్ధి పనులు ఆగకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గారి ఆదేశాల తో ముందుకు వెళ్తున్నామని చెప్పారు. కోవిడ్ జాగ్రత్తలు పాటిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను టిఆర్ఎస్ పార్టీ చేపడుతుందని, ప్రతి ఒక్కరూ అపోహాలు నమ్మకుండా, వ్యాక్సిన్ వేసుకోవాలి తెలియని వాళ్లకు వేయించాలని ఆమె అన్నారు. పలు అభివృద్ధి పనులు త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని, ప్రమాణాలలో నాణ్యత ఉండేటట్లు చూడాలని అధికారులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్, కార్పొరేషన్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి, డి ఈ అశోక్ రెడ్డి, మేనేజర్ శ్రీధర్ రెడ్డి , శానిటేషన్ ఇన్స్పెక్టర్ యాదగిరి, కార్పొరేషన్ కార్పొరేటర్లు టిఆర్ఎస్ అధ్యక్షులు రామిడి రామ్ రెడ్డి, ఏడో డివిజన్ కార్పొరేటర్ గడ్డం లక్ష్మారెడ్డి, పెద్ద బావి శోభ ఆనంద్ రెడ్డి పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, పెద్ద బావి సుదర్శన్ రెడ్డి,సంరెడ్డి స్వప్న వెంకటరెడ్డి, బోయపల్లి దీపికా శేఖర్ రెడ్డి, సూర్ణ గంటి అర్జున్, ఏనుగు రామ్ రెడ్డి, ముత్యాల లలిత కృష్ణ, కార్పొరేషన్ కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, కాలనీవాసులు యువకులు టిఆర్ఎస్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

కరోనా వాక్సినేషన్ సెంటర్లు పెంచాలని వినతి

వేడివల్లి, ఏప్రిల్30 (ప్రజాపాలన ప్రతినిధి) :రామంతాపూర్, హబ్సిగూడ డివిజన్లలో కరోనా వాక్సినేషన్ సెంటర్లను పెంచాలని స్థానిక కార్పొరేటర్లు బండారు శ్రీవాణి, కక్కిరేణి చేతన మేడ్చల్ జిల్లా డిహెచ్ఎంఓ మల్లికార్జున్ రావును కలిసి వినతి పత్రం అందజేశారు. హబ్సిగూడ మరియు రామంతాపూర్ డివిజన్లలో కరోనా వాక్సినేషన్ సెంటర్లను పెంచడంతోపాటు కరోనా టెస్ట్ లు వేరే చోట చేయాలని విజ్ఞప్తి చేశామని కార్పొరేటర్లు తెలిపారు. వెంటనే స్పందించిన డిహెచ్ఎంఓ వెంకట్ రెడ్డి నగర్ మరియు ప్రభుత్వ హోమియోపతి సెంటర్లలో కరోనా టీకా దోసులు పెంచుతామని, కొత్త సెంటర్ల కోసం పై అధికారులతో చర్చించి వెంటనే ఏర్పాటు చేస్తామని తెలిపినట్లు కార్పొరేటర్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ల బీజేపీ అధ్యక్షులు కక్కిరిణి హరీష్, బండారు వెంకట్రావు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో మినిమం అవసరాలు కరువయ్యాయి

– బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జ్ఞానేంద్ర ప్రసాద్

శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి : శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హఫీజ్ పెట్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జ్ఞానేంద్ర ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా జ్ఞానేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస అవసరాలు కూడా కరువయ్యాయి అని అన్నారు. ఆసుపత్రిలో కనీసం సెక్యూరిటీ లేరు, శానిటేషన్ సిబ్బంది లేరు,మాస్కులు గాని మరియు ఇతర నిత్యావసరాలు లేవు అని మండిపడ్డారు. ఆసుపత్రిలో కనీస అవసరాలు ప్రభుత్వం కల్పించాలని అని అన్నారు. కనీసం కోవిడ్ కు సంబంధించిన మినిమం అవసరాలు శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొండాపూర్ ఏరియా ఆసుపత్రితో పాటు పలు ప్రభుత్వ ఆసుపత్రిలో లేవని ప్రభుత్వం వెంటనే స్పందించి నిత్యావసరాలు కలిపించాలని అన్నారు. మేము కూడా మా బాధ్యతగా ఫీడ్ ధ నీడిలాంటి స్వచ్ఛంద సంస్థల ద్వారా మాస్కులు, సెక్యూరిటీలు,శానిటైజర్ లాంటి నిత్యవసరాలను ఏర్పాటు చైయడం జరిగింది అని అన్నారు. ప్రభుత్వం వెంటనే యుద్ధప్రాతిపదిక మీద ప్రభుత్వ ఆసుపత్రిలో మినిమం సౌకర్యాలను మాస్కులు, శానిటేషన్ సిబ్బంది, సెక్యూరిటీ మరియు ఇతర నిత్యావసరాలకు సరిపడా సిబ్బందిని కలిపించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చైయడం జరిగింది.

కరోనాపై తగు జాగ్రత్తలు తీసుకోవాలి:ఎంపీపీ జమున

జగిత్యాల, ఏప్రిల్ 30 (ప్రజాపాలన ప్రతినిధి): సారంగాపూర్ మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు కోల జమునశ్రీనివాస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. రోజురోజుకు పెరుగుతున్న కరోనాను కట్టడి చేయడానికి అధికారులు అంకిత భావంతో పని చేయాలని కోరారు. గ్రామాల్లో శానిటేషన్ చేయాలని ప్రజల్లో కరోనాపై విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పించాలని భయాందోళనకు గురి కాకుండ ధైర్యం భరోసాతో మండల టాస్క్ఫోర్స్ టీంతో కరోనా నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పుల్లయ్య ఎంపివో శశికుమార్ ఐసిడియస్ సూపర్వైజర్ ఆదిలక్ష్మి రెవెన్యూ అధికారులు మరియు పోలీసులు పాల్గొన్నారు.

వరిదాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన వ్యవసాయ అధికారి సురేష్

సారంగాపూర్, ఏప్రిల్ 30 (ప్రజాపాలన ప్రతినిధి): సారంగాపూర్ మండలం సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వహించే సారంగాపూర్ పెంబట్ల వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్ సందర్శించి పరిశీలించారు. రోజువారి రికార్డుల నమోదు పుస్తకాన్ని పరిశీలించారు. సిబ్బంది నిర్వహణ సెంటర్ల ఏర్పాటు టోకెన్ బుక్ నాణ్యత ప్రమాణాల ప్రకారం ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సిబ్బందికి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీఎం రజిత రెడ్డి ఏఈఓలు ఆంజనేయులు వెంకటేష్ సీసీలు విఓఏలు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం పనులను పరిశీలించిన అధికారులు

బీరుపూర్, ఏప్రిల్ 30 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ మండల కేంద్రంలో శుక్రవారం రోజున డిప్యూటీ పంచాయతీ అధికారి ప్రభాకర్ పారిశుద్ధ్యం డ్రైనేజీ బ్లీచింగ్ పౌడర్ శానిటేషన్ తదితర పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కరోనా విజృంభిస్తూన్న తరుణంలో గ్రామాల్లో ప్రతిరోజు శానిటేషన్ తప్పకుండ చేయాలని వీధులన్నీ శుభ్రంగా ఉంచే బాధ్యత అధికారులకు సర్పంచులకు ఉన్నదని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు ఘర్షకుర్తి శిల్పారమేష్ ఏవో అనూష ఎంపీవో రామకృష్ణ రాజు కార్యదర్శి రాజేందర్ కారొబార్ మల్లేష్ గ్రామ పంచాయతీ ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.

మాత శిశు ఆరోగ్య కేంద్రం పనులు పూర్తి చేయాలి - ఎమ్మెల్యే సంజాయ్ కుమార్

జగిత్యాల, ఏప్రిల్ 30 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల జిల్లా కేంద్రంలోని తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 3 కోట్ల రూపాయలతో చేపట్టిన తెలంగాణ డయాగ్నొస్టిక్ కేంద్రం(తెలంగాణ రోగ నిర్ధారణ పరీక్ష కేంద్రం హబ్ మరియు స్పోక్ మోడల్ జగిత్యాల) మరియు 17 కోట్ల రూపాయలతో చేపట్టిన నిర్మాణ పనులైన మాత శిశు ఆరోగ్య కేంద్రం చివరి దశలో ఉన్న పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని అధికారులను కాంట్రాక్టర్లను ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గట్టు సతీష్ కౌన్సిలర్లు వొద్ది శ్రీలత రామ్మోహన్ రావు జుంబర్తి రాజ్ కుమార్ నాయకులు అరె తిరుపతి నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన
సంపాదకీయం
శనివారం 01, మే 2021

కమిటీ మాటున...!

స్వీయ ఆర్థిక యాజమాన్య విధానాన్ని అమలు చేసుకునేలా విద్యుత్ సంస్థలను సిద్ధం చేయాలని, అవి సొరత ఆర్థిక స్థోమతను పెరచుకునేలా చూసేరదుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక అధ్యయన కమిటీని నియమించడం వెనుక కారణాలేమిటా అన్నది తీవ్ర చర్చనీయాంశమైంది. విద్యుత్ రంగంలో తనవైన 'సంస్కరణలు' తీసుకురావడానికి అవసరమైన భూమికను ఏర్పాటు చేయడానికేనన్న విశ్లేషకుల మాటను కొట్టి పారేయలేం. ప్రపంచ బ్యాంకు ఆదేశిత విద్యుత్ సంస్కరణలకు ప్రాతిపదికలు హితేన్ భయ్యా కమిటీ సిఫార్సుల నుండే వచ్చిన విషయం అందరికీ తెలిసిందే! విద్యుత్ బోర్డు మూడు ముక్కలు కావడంతో మొదలై 2000 సంవత్సరంలో గూబ గురు మనిపించేలా చార్జీలను పెంచడానికి అవసరమైన పునాది ఆ కమిటీ నివేదికలోనే పడింది. బుధవారంనాడు ప్రభుత్వం నియమించిన జస్టిస్ కృష్ణమోహన్‌రెడ్డి కమిటీ అటువంటి ప్రయోజనాల కోసమేనా అన్నది ఇప్పుడు విద్యుత్ రంగ విశ్లేషకుల మెదళ్లను తొలిచేస్తున్న ప్రశ్న. విద్యుత్ సంస్థలు ఆర్థిక పరిపుష్టి సాధిరచేరదుకు అరటూనే కమిటీకి ఇచ్చిన మార్గదర్శకాల్లో మానవ వనరులపై ప్రధానంగా దృష్టి సారిరచాలని ప్రభుత్వం పేర్కొనడం పలు సందేహాలకు తావిస్తోంది. విద్యుత్ సంస్థల్లో ఉద్యోగుల సంఖ్య, వారికి చెల్లించే జీత భత్యాలపైనా కోతలు పడే ప్రమాదం ఉంది. రాష్ట్రంలోని అన్ని విద్యుత్ సంస్థల ఉద్యోగులు జెఎసి గా ఎర్పడి తమ సమస్యల పరిష్కారంతోపాటు విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా 2020 ద్వితీయార్ధంలో దశలవారీగా ఆందోళనలు చేశారు. చర్చల పేరిట కాలయాపన చేసిన సర్కారు జెఎసి నాయకులను పోలీసులచే అరెస్టు చేయించింది. తరువాత ఒప్పందం కుదుర్చుకున్నా అందులోని అనేక అంశాలు ఇంకా ఆచరణకు నోచుకోలేదు. ఈ నేపథ్యంలో కోవిడ్ రెండవ దశ బాధల్లో కార్మికులు, ఉద్యోగులూ కొట్టుమిట్టాడు తున్న సమయంలో అధ్యయన కమిటీ సిఫార్సుల సాకుతో ప్రభుత్వం శ్రామికులపై వేటుకు పాల్పడే ప్రమాదం పొంచి ఉంది. ప్రస్తుతర రాష్ట్రంలో డిస్కామ్‌లు రూ.30 వేల కోట్ల నష్టాల్లో ఉండగా, రూ. 80 వేల కోట్ల వరకు రుణ బకాయిలున్నాయంటూ విద్యుత్ సంస్థలు తమ ఆదాయాన్ని పెరచుకునేరదుకు, ఖర్చులు తగ్గిరచుకునేరదుకు ప్రయత్నించాలని సర్కారు సూచించిరది. ప్రభుత్వం వద్ద పరిమిత వనరులే ఉన్నందున అన్ని విధాలా అర్హత కలిగినవాటికే ఆర్థిక సాయం చేయగలదని ఉత్వర్వులో పేర్కొనడం వెనుక వివిధ తరగతులకు ఇప్పుడిస్తున్న విద్యుత్ సబ్సిడీలకు భవిష్యత్తులో కోత పడవచ్చునన్న సందేహం ఎవరికైనా కలుగుతుంది. జీవో 1126ను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంతకంతో ఆర్థిక శాఖ విడుదల చేయడంలోనే దాని ప్రత్యేకత వ్యక్తమవుతోంది. విద్యుత్ సంస్థలపై మాత్రమే అధ్యయనం అయితే ఇంధన శాఖ విడుదల చేసేది. అలాగే కేవలం ఆర్థికపరమైన అంశాలకే అయితే ఆ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి జీవో జారీ చేసేవారు. కమిటీ సిఫార్సుల పర్యవసానాలు బహుముఖంగా ఉంటాయనడానికి జీవో జారీలో ప్రత్యేకత ఓ నిదర్శనం. కొన్ని సంక్షేమ పథకాలకు అధిక కేటాయింపుల్లో తప్ప మౌలిక ఆర్థిక విధానాల విషయంలో వైఎస్ఆర్‌సిపి, టిడిపిల మధ్య తేడా లేదు. అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడికి మోకరిల్లడంలో, కేంద్రం లోని బిజెపి సర్కారుతో దోబూచులాడడంలోనూ జగన్ మోహన్ రెడ్డి, చంద్రబాబు పోటాపోటీనే! దేశవ్యాప్త రైతు ఉద్యమ డిమాండ్లలో మూడు నల్ల వ్యవసాయ చట్టాల రద్దుతోపాటు విద్యుత్ చట్ట సవరణల ఉపసంహరణ కూడా ఒకటి. నాలుగు నెలలకు పైగా ఉద్యమం సాగుతున్నా మొండిగా వ్యవహరిస్తున్న మోడీ సర్కారు విద్యుత్ చట్ట సవరణలపై గడచిన ఫిబ్రవరిలో రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రతిపాదనలు పంపింది. రాష్ట్రాలపై వివిధ ఆంక్షలు విధిస్తోంది. కేంద్ర ప్రభుత్వ ఒత్తిడితోనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయ పంప్‌సెట్లకు మీటర్లు బిగిస్తోన్న విషయం తెలిసిందే. నయా ఉదారవాద ఆర్థిక విధానాల అమలులో విద్యుత్ రంగ సంస్కరణలు కీలకం. ఆ విధానా లను అనుసరించే జగనన్న ప్రభుత్వం తనదైన శైలిలో 'సంస్కరణలు' అమలు చేయడానికి అధ్యయన కమిటీ ఒక సాధనంలా అనిపిస్తోంది. విద్యుత్ వినియోగదార్లయిన రాష్ట్ర ప్రజలు, విద్యుత్ ఉద్యోగులు, కార్మికులు అప్రమత్తంగా ఉండాలి.

కార్మిక హక్కులపై పెట్టుబడి దాడిని వ్యతిరేకిద్దాం

ఈ మేడే రోజున దేశంలోని, ప్రపంచం అన్ని మూలల్లోని కార్మికులు, శ్రమజీవులందరూ :అందరికీ ఉచితంగా టీకా మందులివ్వాలని, ఉచిత ఆరోగ్య సౌకర్యాలు కల్పించాలని ఐక్యంగా డిమాండ్ చేయండి. జీవనోపాధి మీద, కార్మికులు, శ్రమ జీవులు పోరాడి సాధించుకున్న హక్కుల మీద పెట్టుబడి చేస్తున్న దాడికి వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడండి. ప్రజా ప్రత్యామ్నాయం కోసం ఐక్యంగా పోరాడండి. కార్మిక వర్గాన్ని, ప్రజలను విభజించే ప్రయత్నాలను ఐక్యంగా ఓడించండి. పెట్టుబడిదారీ వ్యవస్థ అనాగరికమైన, క్రూరమైన రూపాన్ని...2019 చివరి నుండి అది కొనసాగిస్తున్న విధ్వంసాన్ని...కరోనా బట్టబయలు చేసింది. ఇంతకు ముందెన్నడూ లేని స్థాయిలో శాస్త్ర, సాంకేతిక రంగాల్లో అభివృద్ధి సాధించినా, అత్యధిక ప్రజల కనీస అవసరాలను, ప్రాణాలను అది కాపాడలేకపోయింది. ఈ వ్యవస్థలో ఆరోగ్యం ప్రాథమిక హక్కు కాదు. అది కొన్న వారికి మాత్రమే లభిస్తుంది. ఆరోగ్యం, విద్య, నివాసం, ఆహారం పేదలకు మరింతగా అందుబాటులో లేకుండా పోతోంది. కరోనా సమయంలో పేదల సంఖ్య పెరిగింది. లక్షల మంది తమ ఉపాధి కోల్పోయారు. ప్రజారోగ్యాన్ని నిర్లక్ష్యం చేసి ప్రైవేట్ ఇన్సూరెన్స్ ఉన్న వారికే ఆరోగ్యం అందుబాటులో ఉంచినందువలన ధనిక దేశమైన అమెరికా వేలాది కరోనా చావులను నివారించ లేకపోయింది. మన పాలకులు ఇటువంటి వారి సాహచర్యంలో ఉన్నారు. ఈరోజున కొద్ది సంఖ్యలో ఉన్న సంపన్న దేశాలు కరోనా టీకాలను నియంత్రిస్తూ వాటిని అనేక పేద దేశాలకు అందుబాటులో లేకుండా చేస్తున్నాయి. పెట్టుబడి కంటె ప్రజలకే ప్రాధాన్యత నిచ్చే సోషలిస్టు వ్యవస్థ గొప్పతనాన్ని కరోనా మహమ్మారి అనుభవం ఎత్తి చూపింది. సార్వత్రిక ఆరోగ్య వ్యవస్థ, తక్షణ ప్రభుత్వ జోక్యంతో సోషలిస్టు దేశాలలో కరోనా నియంత్రించబడింది. దాంతో మరణాలు నామమాత్రంగా ఉన్నాయి. చైనా, వియత్నాం, ఉత్తర కొరియా దేశాలు దీనికి సాక్షీభూతంగా ఉన్నాయి. చైనా, వియత్నాం దేశాలు తమ ఆర్థిక వ్యవస్థలను తిరిగి గాడిలో పెట్టాయి కూడా. ఫిబ్రవరి 2021 కల్లా చివరి 9 కోట్ల 89 లక్షల మంది గ్రామీణ ప్రజలను పేదరికం నుండి బయట పడేయటంలో చైనా పూర్తి విజయాన్ని సాధించింది. కరోనా దీర్ఘకాలిక ప్రభావం వలన 2030 కల్లా ప్రపంచంలోని 21 కోట్ల మంది ప్రజలు అదనంగా అత్యంత పేదరికం లోకి పోతారని ఐక్యరాజ్య సమితి అంచనా వేసిన నేటి పరిస్థితుల్లో చైనా సాధించిన విజయాన్ని ప్రత్యేకంగా పేర్కొనాలి. అమెరికన్ సామ్రాజ్యవాదం విధించిన అమానవీయమైన ఆటంకాలు, ఆంక్షలు ఎదుర్కొంటున్నప్పటికీ క్యూబా తన వైద్యులను, ఆరోగ్య కార్యకర్తలను కరోనా కట్టడికి ఆఫ్రికా, లాటిన్ అమెరికన్ దేశాలకే కాకుండా యూరప్ లోని ఇటలీ వంటి అభివృద్ధి చెందిన దేశాలకు (మొత్తం 51 దేశాలకు) పంపింది. ప్రపంచానికి నిస్వార్థ ఆరోగ్య సేవలు అందిస్తున్న క్యూబన్ డాక్టర్లకు నోబెల్ బహుమతి ప్రదానం చేయాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నది. ప్రజల జీవనోపాధిని, వారి మనుగడను ప్రమాదంలోకి నెడుతూ కరోనా అవకాశాన్ని బిజెపి ప్రభుత్వం ఉపయోగించుకుని భూస్వాములు, పెట్టుబడిదారీ వర్గాల లాభాల దాహాన్ని తీర్చేందుకు తన నూతన సరళీకరణ విధానాలను దూకుడుగా అమలు చేయటాన్ని సిఐటియు గర్హిస్తున్నది. ఓటింగ్ నిర్వహించాలని అడిగిన యం.పి లను సస్పెండ్ చేసి మూడు వ్యవసాయ బిల్లులను పాస్ చేసింది. పార్లమెంట్‌లో ప్రతిపక్షం లేని సమయంలో లేబరు కోడ్‌లను పాస్ చేసింది. స్వావలంబన (ఆత్మ నిర్భర్) అనే మోసపూరిత నినాదం మాటున ప్రభుత్వ రంగ హోల్‌సేల్ ప్రైవేటీకరణకు ముందుకు పోతోంది. మొత్తం భారత దేశాన్ని, దాని సంపదయిన ప్రకృతి వనరులు, ప్రభుత్వ రంగాన్ని మరియు సంపద సృష్టికర్తలైన కార్మికులు, రైతులను స్వదేశీ, విదేశీ కార్పొరేట్లకు తాకట్టు పెడుతోంది. 19వ శతాబ్దం నాటి వలస దోపిడీ తరహా పరిస్థితుల లోకి దేశాన్ని, ప్రజలను నెడుతోంది.

సరళీకరణ విధానాల అమలు కాలంలో దేశంలోని మూడు భారీ టీకా మందుల ఉత్పత్తి కర్మాగారాలు మూతపడటంతో వాటి ఉత్పత్తి ఇపుడు ప్రైవేటు కంపెనీల చేతిలోకి పోయింది. భారత ప్రభుత్వం కూడా వాటి దగ్గర కొనాల్సి వస్తోంది. ఒకప్పుడు టీకా ఉత్పత్తిలో ముందు పీఠిన ఉన్న దేశం ఇపుడు తీవ్రమైన కరోనా టీకాల కొరతను ఎదుర్కొంటోంది. వాటి ఉత్పత్తిని పెంచి అందరికీ అందుబాటులోకి తేవటంలో ప్రభుత్వం విఫలమైంది. సులభతర వ్యాపారాన్ని ప్రోత్సహించటానికి, ఎటువంటి ఆటంకాలు లేని దోపిడీ కోసం లేబర్ కోడ్‌లను బిజెపి ప్రభుత్వం పాస్ చేసింది. చట్టాలను అతిక్రమించే యజమానుల చర్యలను లేబర్ కోడ్‌లు ఇపుడు చట్టబద్ధం చేశాయి. మరో పక్క హక్కుల కోసం కార్మికులు చేసే ఉమ్మడి కార్యాచరణను నేరంగా పరిగణించాయి. సార్వత్రికమైన, మేడేకు ప్రతి రూపంగా ఉన్న 8 గంటల పని నీరుగార్చబడింది. కార్మిక హక్కులకు సంబంధించి వలస కార్మికుల జాతీయ విధాన ముసాయిదాలో ఎటువంటి ప్రస్తావన లేదు. రెండో దశ కరోనా దేశాన్ని నాశనం చేస్తున్నది. మరోసారి లాక్‌డౌన్లు వస్తాయనే భయంతో వేలాది వలస కార్మికులు తమ స్వస్థలాలకు వెనుదిరుగుతున్నారు. వినాశకరమైన పెట్టుబడిదారీ సరళీకరణ విధానాల వలన ఆర్థిక వ్యవస్థలో ఉపాధిని కల్పించే సామర్థ్యం దెబ్బతిని భారతదేశంతో సహా ప్రపంచమంతటా నిరుద్యోగం విజృంభిస్తోంది. అయితే, కరోనా సమయంలో భారత బిలియనీర్ల సంపద 35 శాతం పెరిగినట్లు ఆక్స్‌ఫామ్ నివేదిక వెల్లడించింది. సామాన్య ప్రజలు తమ డబ్బును దాచుకునే ప్రభుత్వరంగ బ్యాంకులు, తమకు కష్టకాలంలో రక్షణగా నిలిచే ప్రభుత్వరంగ ఇన్సూరెన్సు కంపెనీలు బడా కార్పొరేట్లకు అప్పజెప్పబడుతున్నాయి. రక్షణ, రైల్వేలు, కమ్యూనికేషన్లు, పౌరవిమానయానం, ఓడరేవులు, విద్యుత్తు, ఉక్కు, గనులు విదేశీ గుత్త సంస్థలతో సహా ప్రయివేటు కార్పొరేట్లకు ఇవ్వబడుతున్నాయి. ఆరోగ్యం, విద్య, సంక్షేమ పథకాలతో సహా మొత్తం ఆర్థిక వ్యవస్థ ప్రైవేటీకరణకు లక్ష్యంగా చేయబడింది. పరిశ్రమలు, సర్వీసులే గాకుండా మొత్తం వ్యవసాయ రంగాన్ని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు తలుపులు బార్లా తెరిచింది. చిన్న రైతుల చేతిలో ఉన్న వ్యవసాయాన్ని కార్పొరేట్లు స్వాధీనం చేసుకునేందుకు మూడు వ్యవసాయ చట్టాలు ఉద్దేశించబడ్డాయి. మద్దతు ధరలను, ధాన్య సేకరణను ఉపసంహరించి రైతులను అంతర్జాతీయ మార్కెట్ల ఒడిదుడుకులకు బలిచేసే విధంగా కార్పొరేట్ వ్యవసాయం ప్రోత్సహించబడింది. ఇది ప్రజా పంపిణీ వ్యవస్థ కూలిపోవటానికి దారి తీస్తుంది. ప్రజల ఆహార భద్రతకు ప్రమాదం తెస్తుంది. అత్యధిక రైతులు తమ భూముల నుండి తొలగించబడతారు. కార్మిక, రైతు, ప్రజా, జాతి వ్యతిరేక బిజెపి విధానాలను వ్యతిరేకిస్తూ పోరాడుతున్న కార్మికులు, రైతులు ఇతర శ్రమ జీవులందరినీ సిఐటియు అభినందిస్తున్నది. దేశవ్యాప్తంగా కార్మికులు వారి పోరాటంలో భాగస్వాములు కావటం సిఐటియు కి గర్వకారణం. బడా పెట్టుబడిదారులు, వారి ప్రతినిధుల దాడి నుండి తమ హక్కులు, పని పరిస్థితుల పరిరక్షణ కోసం పోరాడుతున్న కార్మిక వర్గాన్ని సిఐటియు అభినందిస్తోంది. లాక్‌డౌన్ సమయంలో తమ ఇంటి నుండి నిరసన తెలియజేసిన

కార్మికవర్గం తమ పోరాటాన్ని పెంచుకుంటూ పోయి 26 నవంబర్ సమ్మెను విజయవంతం చేసింది. ఈ నిరసనలకు చొరవ చేసినందుకు సిఐటియు గర్విస్తోంది. భారీగా స్పందించిన కార్మికులను అభినందిస్తున్నది. బొగ్గు, ఉక్కు, బ్యాంకు, బీమా, ప్రైవేటు సంఘటిత రంగం, స్కీము వర్కర్లు, ఉద్యోగులు మరియు లక్షలాది మంది అన్ని రంగాల కార్మికులు పోరాట బాటలో ఉన్నారు. దేశ సంపదను ఉత్పత్తి చేస్తున్న కార్మికులు, రైతుల మధ్య సంఘీభావం పెరుగుతుండటం గొప్ప ప్రాముఖ్యత కలిగిన అంశం. అటువంటి సంఘీభావాన్ని, ఐక్యతను అభివృద్ధి చేసేందుకు సిఐటియు సదా కృషి చేస్తున్నది. కరోనా కాలంలో తమ కోర్కెలపైన కార్మికులు, రైతులు తమ పోరాటాలను తీవ్రం చేయటమేగాక, పరస్పరం ఒకరి పోరాటాలలో మరొకరు పాల్గొన్నారు. ఇటువంటి కార్మిక కర్షక ఐక్య పోరాటాలు విశాల ప్రజానీకంతో ఉన్నత స్థాయిలో జరిగితే సరళీకరణ విధానాలకు వ్యతిరేకంగానే గాక పెట్టుబడిదారీ దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా కూడా పోరాటాలను పురోగమింపజేసే చారిత్రక అవకాశం వస్తుందని సిఐటియు నమ్ముతుంది. తన విధానాలకు వ్యతిరేకతను, నిరసనను తప్పుడు పద్ధతులతో బిజెపి ప్రభుత్వం అణచివేసే ప్రయత్నం చేయటాన్ని సిఐటియు తీవ్రంగా ఖండిస్తుంది. ప్రజల రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామిక హక్కులు, పార్లమెంటరీ ప్రమాణాలు ఉల్లంఘించబడుతున్నాయి. తన చర్యలకు నిరసన తెలిపే, తన విధానాలను వ్యతిరేకించే వారిని భయపెట్టటానికి, బెదిరించటానికి, జైలుకు పంపటానికి బిజెపి ప్రభుత్వం తన అధీనంలోని ఆర్థిక నేరాలను విచారించే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇ.డి), ఆదాయ పన్ను, సిబిఐ, ఢిల్లీ పోలీసు యంత్రాంగాన్ని, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టాన్ని, జాతీయ భద్రతా చట్టాన్ని ప్రయోగిస్తున్నది. వందలాది మంది విద్యార్థులు, మహిళలు, జర్నలిస్టులు, ట్రేడ్ యూనియన్ కార్యకర్తలు, మానవ, పౌర హక్కుల కార్యకర్తలు ఈ చట్టాల కింద అరెస్టయి బెయిలు లేకుండా సంవత్సరాల తరబడి జైళ్ళలో మగ్గుతున్నారు. నిరంతరాయంగా వస్తున్న పెట్టుబడిదారీ సంక్షోభానికి స్పందనగా పాలకవర్గాలు ఆర్థిక, రాజకీయ వ్యవస్థల్ని కేంద్రీకృతం చేస్తున్నాయి. నిరంకుశ పోకడలలో భాగంగా ప్రజాస్వామిక విభాగాలను ధ్వంసం చేస్తున్నాయి. సమాఖ్య నిర్మాణంలో భాగంగా ఉన్న రాష్ట్రాల హక్కులు హరింపబడుతున్నాయి. తమ ప్రయోజనాలను కాపాడటంలో వ్యవస్థ వైఫల్యాన్ని దేశంలోని, ప్రపంచంలోని కార్మికులు గుర్తిస్తున్నారు. కార్పొరేట్లకు ఊడిగం చేసే బిజెపి ప్రభుత్వ లక్షణం ప్రజలకు క్రమేపీ అర్థమవుతోంది. ఈ అవగాహన మరింత విస్తృతం కావాలి. కేంద్రంలో వస్తున్న వరుస ప్రభుత్వాల విధానాలకు తమ రోజువారీ సమస్యలకు ఉన్న లింకు ప్రజా బాహుళ్యం అర్థం చేసుకునే లా చైతన్యపరచాలి. వారి మిత్రులెవరో, శత్రువులెవరో గుర్తించేలా సహాయపడాలి. తమ శత్రువులపై తమ మిత్రులతో కలిసి ఐక్యంగా పోరాడేలా వారిని సమీకరించాలి. ప్రజల మీద, ఆర్థిక వ్యవస్థ మీద, ప్రజాస్వామ్య వ్యవస్థ మీద, సామాజిక సామరస్య వాతావరణం మీద, మొత్తం జాతీయ సమగ్రత మీద పూర్తి స్థాయిలో దాడి జరుగుతోంది. ఈ దాడులను తిప్పికొట్టాల్సిన కార్మికవర్గం, తన వ్యక్తీకరణలన్నిటిలోనూ సమగ్రమైన అవగాహనతో వ్యవహరించాలి. కార్మికులు, ప్రజల హక్కులు, వారి జీవనోపాధి పరిరక్షణ కోసం, ప్రజాస్వామిక వ్యవస్థ మరియు విలువలు, దేశ ఆర్థిక వ్యవస్థ మరియు వనరులు, వీటన్నింటిని మించి ప్రజల ఐక్యతను కాపాడుకోవటం కోసం కార్మికవర్గం ప్రజలతో కలిసి ఐక్యంగా పోరాడాలి. దీని కోసం పెట్టుబడిదారీ వ్యవస్థ యొక్క అంతర్గత దోపిడీ గుణాన్ని బహిర్గతం చేసేందుకు నిరంతరం, నికరంగా ప్రయత్నించాలి. ఆ వ్యవస్థ అమానవీయ కుయుక్తులను, వాటిని ప్రోత్సహించే రాజకీయాలను బట్ట బయలు చేయాలి. ఈ మేడే రోజున ఈ కర్తవ్యాన్ని చేపడదామని ప్రతిజ్ఞ చేద్దాం. ఈ మేడే రోజున దేశంలోని, ప్రపంచం అన్ని మూలల్లోని కార్మికులు, శ్రమజీవుల ందరూ: అందరికీ ఉచితంగా టీకా మందులివ్వాలని, ఉచిత ఆరోగ్య సౌకర్యాలు కల్పించాలని ఐక్యంగా డిమాండ్ చేయండి. జీవనోపాధి మీద, కార్మికులు, శ్రమ జీవులు పోరాడి సాధించుకున్న హక్కుల మీద పెట్టుబడి చేస్తున్న దాడికి వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడండి. ప్రజా ప్రత్యామ్నాయం కోసం ఐక్యంగా పోరాడండి. కార్మిక వర్గాన్ని, ప్రజలను విభజించే ప్రయత్నాలను ఐక్యంగా ఓడించండి. మే డే వర్ధిల్లాలి.

చిక్కకోయీ కరోనాకు...

నిన్ను నీవు బంధించికో
గృహ నిర్బంధం వలన నీవు
నష్టపోయేది ఎంతైనా కానీ
నీ ప్రాణంకన్నా విలువైనది
ఏమున్నది నష్ట పోవడానికి
అత్యవసరమై వెళ్లాల్సి వస్తే
ముక్కుకు మాస్క్
చేతులకు శానిటైజర్
మన దేహాంగాలు కావాలి
భౌతిక దూరం పాటించాలి
కంటికి కనిపించని కరోనాతో
అప్పుడే కళ్ళు తెరచిన
నవజాత శిశువూ
ఓ యోధుడిలా పోరాడాల్సిందే
ఎందెందు వెదకిచూచినా
అందు కలదు కరోనా అనే చందాన
అందరూ అప్రమత్తంగా వుండాల్సిందే
చిక్కకోయీ కరోనాకు.. చిక్కావా..
ఆసుపత్రిలో బెడ్ వుండదు
శ్మశానంలో స్థలం వుండదు
చిక్కి బిక్కిరించుట కంటే
తప్పించుకొని వెక్కిరించుట మేలు
ఏది ఏమైనా ఆత్మస్థైర్యం కోల్పోకు !

కాలనీలో వివిధ సమస్య గురించి రాష్ట్ర విద్యాశాఖ మంత్రికి వినతి

బాలపూర్:(ప్రతినిధి) ప్రజా పాలన : వర్షాకాలంలో ముంవు ప్రభావంతో కాలనీలా సమస్య ఎక్కువగా కనిపిస్తుందినీ, ఆ ప్రభావం ఉండకుండా గుర్రంగూడ నుండి అల్మాస్గూడ బీట్ రోడ్డు విస్తరణకు, అదేవిధంగా వీధిదీపాల కొరకు మంత్రికి వినతి కాలనీవాసులు సమర్పించారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 6వ డివిజన్ కార్పొరేటర్ దడిగ శంకర్ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శుక్రవారం నాడు మంతి తో కలిసి కార్పొరేషన్ అధికారులు శ్రీకారం చుట్టారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ....గుర్రం గూడా గ్రామం నుండి అల్మాస్గూడ బీట్ రోడ్డు విస్తీర్ణ తొందర్లో పరిష్కరిస్తానని, అదేవిధంగా వీధి దీపాలకు తొందర్లోనే మంజూరు అవుతాయని ఆమె హామీ ఇచ్చారు. ప్రతి కాలనీలో కృష్ణ మంచి నీళ్లు అమలు అవుతాయని చెప్పారు. ప్రజలందరికీ కరోనా మహమ్మారి జాగ్రత్తలు తప్పక పాటిస్తూ వ్యాక్సిన్ వేసుకొని వేయించాలని అన్నారు. మొక్కలు నాటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా పర్యావరణం కలిగి ఉండేటట్లు చూసుకోవాలి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ మేయర్ చిగురుంత పారిజాత నరసింహారెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్, కార్పొరేషన్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి, డి ఈ ఈ అశోక్ రెడ్డి, కార్పొరేషన్ అధికారులు, కార్పొరేషన్ టిఆర్ఎస్ అధ్యక్షుడు రామిడి రామ్ రెడ్డి, కార్పొరేషన్ కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, టిఆర్ఎస్ అభిమానులు, కాలనీవాసులు,కార్యకర్తలు ,మహిళామణులు, యువకులు , తదితరులు పాల్గొన్నారు.

ఐనాపూర్ గ్రామంలో హైడ్రోక్లోరేషన్ స్ప్రే చేయించిన సర్పంచ్

పరిగి, 30 ఏప్రిల్ ప్రజాపాలన ప్రతినిధి : నియోజక వర్గం, దోమ మండల పరిధిలోని ఐనాపూర్ గ్రామంలో కారోనా కేసులు పెరుగుతుడటంతో గ్రామ సర్పంచ్ గార్ల పల్లి మల్లేశం దగ్గర ఉండి హైడ్రోక్లోరేషన్ స్ప్రే చేయిచటం జరిగింది. గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని వార్డులోమోరీలు శుభ్రం చేయించి బ్లీచింగ్ పౌడర్ చలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అత్యవసరమైతే తప్ప బయటికి రాకూడదని ప్రతి ఒక్కరూ సామాజిక దూరాన్ని పాటించాలని తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అని సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బుగ్గయ్య.గ్రామ పరిశుద్ధ కార్మికులసిబ్బంది వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఐసోలేషన్ సెంటర్ లలో మెరుగైన వైద్యం అందించాలి:..కలెక్టర్ కు బిజెపి వినతి

మంచిర్యల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్29, ప్రజాపాలన :మంచిర్యాల జిల్లాలో ఉన్న ఐసోలేషన్ సెంటర్ లలో మెరుగైన వైద్యం అందించాలని , కరోనా టెస్టింగ్ కిట్లు కొరత తీర్చాలని శుక్రవారం జిల్లా కలెక్టర్ భారతీ హొళికేరి కి బిజెపి జిల్లా అధ్యక్షులు రఘునాథ్ ఆద్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ మంచిర్యాల పట్టణం హైటెక్ సిటీలో ఉన్న కోవిడ్ ఐసోలేషన్ కేంద్రాన్ని పూర్తి స్థాయి కోవిడ్ కేర్ ఆస్పత్రిగా మార్చి ఆక్సిజన్ బెడ్లు ఏర్పాటు చేసి బాధితులకు మెరుగైన వైద్య సదుపాయాలు అందజేయాలి అని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న కోవిడ్ టెస్టింగ్ సెంటర్ల లో కిట్లు కొరత తీవ్రంగా ఉండటం తో టెస్టుల కోసం ఆసుపత్రులకు వచ్చిన బాధితులు వెనుదిరుగుతున్నరు. కావున జిల్లా వ్యాప్తంగా అన్ని టెస్టింగ్ సెంటర్ల లో సరిపడా కిట్లు ఏర్పాటు చేసి టెస్టుల కోసం వచ్చిన ప్రతి ఒక్కరికీ పరీక్ష చేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో సరిపడా సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు.జిల్లా లో ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో సరిపడా ఆక్సిజన్, రేమిడిసివిర్ మరియు ఇతర ఔషధాలు కొరత లేకుండా అందుబాటులో ఉంచుకోవాలని కోరారు.లక్షట్టిపెట్ , చెన్నూర్ పట్టణాల్లో ఐసోలేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.కోవిడ్ చికిత్స కోసం ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్తున్న బాధితుల నుండి అధిక ఫీజులు దోపిడీని అరికట్టాలని , హోం ఐసోలేషన్ లో ఉండి చికిత్స పొందుతున్న బాధితులకు హోం ఐసోలేషన్ మెడిసిన్ కిట్లు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శులు బోయిని హరికృష్ణ, గాజుల ప్రభాకర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముదాం మల్లేష్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు జోగుల శ్రీదేవి, పట్టణ కార్యదర్శి కుదురుపాక గంగన్న, తోట మల్లికార్జున్, ప్రవీణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి మూడు లక్షలు

బాలపూర్:(ప్రతినిధి) ప్రజా పాలన : అర్హులైన లబ్ధిదారులకు ఏడు మందికి మూడు లక్షల రూపాయలు మంత్రి అందజేత. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిరుపేదల పాలిట ఆపన్నహస్తం గా మారిన ముఖ్యమంత్రి సహాయనిధి.... అర్హులైన లబ్ధిదారులకు ఏడు మందికి మూడు లక్షల రూపాయల చెక్కులను తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదగా అందజేశారు. లబ్ధిదారులు సంతోషంతో ఆనంద భాష్పాలతో కెసిఆర్ నిరుపేదల ఆశాజ్యోతి అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో మేయర్ చిగురింత పారిజాత నరసింహా రెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్ , కార్పొరేషన్ కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

27 కరోనా పాజిటివ్ కేసులు నమోదు

పరిగి, 30ఏప్రిల్ ప్రజాపాలన ప్రతినిధి : పరిగి నియోజక వర్గం, దోమ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం 121 మందికి కరోనా పరీక్షలు నిర్వహించగా అందులో 27 మందికి కరోనా పాజిటివ్ వచ్చినట్లు వైద్యులు వెల్లడించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి పితాంబరం మాట్లాడుతూ దాదాపూర్ 1 పరిగి 2 బద్లాపూర్ 2 దోమ 5 ఐనాపూర్ 6 తిమ్మాయపల్లి 1 బొంపల్లి 2 బ్రహ్మన్ 1 మైలారం 2ఉదరవపల్లి 1 కోడయపల్లి 1 బ్రహ్మన్ పల్లి పెద్ద తండా 1 కుల్కచర్ల 2 వచ్చినట్లు తెలియచేశారు.

జిల్లా కేంద్రంలో కోవిడ్ వార్ రూం ఏర్పాటు

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

వికారాబాద్ ఏప్రిల్ 30 ప్రజా పాలన బ్యూరో : సెకండ్ వేవ్ కరోనా నిర్మూలనే లక్ష్యంగా ప్రతి జిల్లా కేంద్రంలో కోవిడ్ వార్ రూమ్ ఏర్పాటు చేయనున్నామని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్థ సుధాకర్ రెడ్డి స్వగృహంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా పరిధిలోని నాలుగు నియోజకవర్గాలు వికారాబాద్ పరిగి తాండూర్ కొడంగల్ లతో పాటు నవపేట్ మండలంలో కూడా కోవిడ్ వార్ రూమ్ ఏర్పాటు చేయనున్నామని పేర్కొన్నారు. కువైట్ బారినపడిన వారు ఆస్పత్రి చేరకముందే మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు వివిధ వర్గాల ప్రజలను ఆదుకునేందుకు ఏఐసిసి అధ్యక్షురాలు సోనియా గాంధీ ఆదేశాల మేరకు ప్రతి జిల్లా కేంద్రంలో రూమ్ ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు కోవిడ్ వార్ రూం ఏర్పాటుకు జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే సహకారం తీసుకుంటామని వివరించారు. పటాన్ చెరువు సమీపంలో టి ఆర్ ఆర్ మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో కరోనా బాధితులకు అన్ని రకాల వైద్య చికిత్సలు అందిస్తున్నామని గుర్తు చేశారు కరోనా బాధితులను ఆదుకునేందుకు 24 గంటలు నేను నా స్వంత ఆసుపత్రిలో అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు ఎవరైనా కరోనా బారిన పడితే వెంటనే 98490 38188 కు ఫోన్ చేయాలని కోరారు. కోవిడ్ లక్షణాలతో బాధపడుతున్న వారు సిటి స్కాన్ , ఆర్ టిపిసిఆర్ లలో నమోదైన వివరాలను పై నంబర్ కు వాట్సాప్ లో పంపాలని సూచించారు. అనుభవజ్ఞులైన వైద్యులతో మీరు పంపిన వివరాలను పరిశీలించి వైద్ర చికిత్స అందించుటకు వీలు కలుగుతుందని పేర్కొన్నారు. ఆసుపత్రికి వచ్చిన రోగికి పరీక్షలు, కోవిడ్ తీవ్రత గుర్తింపు, వైద్యం మూడు రకాలుగా పరీక్షలు నిర్వహించి వైద్యం అందజేస్తామని వివరించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్థ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యమే కొట్టొచ్చినట్లు కనబడుతున్నదని విమర్శించారు. సెకండ్ వేవ్ అత్యంత ప్రమాదకరమని తెలిసినా ఎన్నికలు నిర్వహించడం మూర?త్వం అని దెప్పి పొడిచారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ వేణుగోపాల్ రెడ్డి, బ్లాక్ అధ్యక్షుడు అనంత్ రెడ్డి, రెడ్యా నాయక్, చావల శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

కంజర్ల కృష్ణమూర్తిచారి మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలి

శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి : శ్రీ శ్రీ మహంకాళి విశ్వకర్మ సంఘం రామచంద్రపురం అధ్యక్షులు, పటాన్చెరు నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు, కే కృష్ణమూర్తి చారి ఫౌండేషన్ చైర్మన్ కంజర్ల కృష్ణమూర్తి చారి నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ, కే. కృష్ణమూర్తి చారి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంకెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని ముమ్ముందు పేరు ప్రతిష్టలు సంపాదించాలని, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ వారి తమ్ముడు రాజేందర్ చారి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి

గుమ్మడిదల, ఏప్రిల్ 30, ప్రజాపాలన ప్రతినిధి:గుమ్మడిదల మండలం కానుకుంట గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నల్లవలి ఎంపీటీసీ కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి శుక్రవారం నాడు సందర్శించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా వ్యాక్సిన్, కోవిడ్-19 టెస్టులు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగు చర్యలు చేపట్టాలని వైద్యులకు, ఆరోగ్యకేంద్ర సిబ్బందికి ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు నక్క వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.

కట్టడి చేస్తున్నారా..? ఎక్కువ చేస్తున్నారా..?

కరోనా వ్యాక్సిన్ సెంటర్లలో నిబంధనలు పాతర

మౌళిక సదుపాయాలు మరిసిన అధికారులు, బౌతిక దూరం పాటించని రోగులు

అధికారుల తీరు మారకుంటే కరోనా రెట్టింపు

బెల్లంపల్లి మార్చి 30 ప్రజా పాలన ప్రతినిధి:బెల్లంపల్లి పట్టణం లోని వ్యాక్సినేషన్ సెంటర్లలో కనిపిస్తున్న ఈ ఈ దృశ్యాల వల్ల అధికారులు కరోనా లను కట్టడి చేస్తున్నారా..? వ్యాధి అభివృద్ధి చేస్తున్నారా..! అనే సందేహం వస్తుంది.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో జిల్లా అధికార యంత్రాంగం కరోనా వ్యాక్సిన్ వేయించడం లో ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అనే మాటల్లో ఎలాంటి వాస్తవాలు కనబడటం లేదు, బెల్లంపల్లి పట్టణం లోని షంషేర్ నగర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో మరియు ఏరియా హాస్పిటల్ లోని వ్యాక్సినేషన్ సెంటర్లో నీ ఈ దృశ్యాలు చూస్తే కరోనా కరోనా లేకపోయినా వ్యాక్సిన్ ల కోసం వస్తే కరోనా వచ్చే విధంగా పరిస్థితులు ఉన్నాయని వ్యాక్సిన్ కోసం వచ్చే ప్రజలకు కనీసం కూర్చోడానికి కుర్చీలు ఎండ లేకుండా నీడ కోసం కనీసం షామియానాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల ఎండలో నిలబడాల్సి వస్తుందని ప్రజలు వాపోతున్నారు ఇలాంటి పరిస్థితులలో ప్రభుత్వం గానీ జిల్లా అధికారులు గాని సింగరేణి అధికారులు గాని వ్యాక్సిన్ సెంటర్లో కనీస సదుపాయాలు కల్పించాలని వారు కోరుతున్నారు.

వలస కార్మికుల పరామర్శించిన జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్

జిన్నారం, ఏప్రిల్ 30, ప్రజాపాలన ప్రతినిధి:గుమ్మడిదల మండలం అన్నారం గ్రామ పంచాయతీ పరిధిలో గల ఇటుక బట్టీ కార్మికులను జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్ పరామర్శించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐసిసి పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇటుక బట్టీల ఒరిస్సా కార్మికులను వాళ్ల సొంత రాష్ట్రాలకు తరలించేందుకు బట్టీల యజమానులతో మాట్లాడి బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని బట్టిల కార్మికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కాంగ్రెస్ పార్టీ తరపున దగ్గరుండి వాళ్లను బస్సులో పంపించామని, ఇతర రాష్ట్ర కార్మికులను యజమానులు హింసిస్తే ఊరుకునే ప్రసక్తి లేదని ఆయన హెచ్చరించారు,కార్మికులు తమ సొంత ఇళ్లల్లోకి సంతోషంగా వెళ్లాలని మనస్ఫూర్తిగా కోరుతూ పంపించమన్నారు. ఈ కార్యక్రమంలో దోమడుగు ఎంపీటీసీ గోవర్ధన్ గౌడ్, గుమ్మడిదల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరారెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు ప్రతాప్ రెడ్డి, అన్నారం ఉప సర్పంచ్ మురళి తదితరులు పాల్గొన్నారు.

ఇటుక బట్టీల కార్మికులను స్వరాష్ట్రాలకు పంపించిన తహశీల్దార్ సుజాత

గుమ్మడిదల, ఏప్రిల్ 30, ప్రజాపాలన ప్రతినిధి:యాజమాన్యాల చెరనుండి ఇటుక బట్టీల కార్మికులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు తహశీల్దార్ సుజాత, ఎస్ఐ విజయ్ కృష్ణ గురువారం వారివారి స్వంత గ్రామాలకు పంపడానికి తగు చర్యలు చేపట్టారు, ఈ సందర్భంగా తాహశీల్దార్ సుజాత మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బట్టీల్లో పనిచేస్తున్న 79 మంది కార్మికుల అభిప్రాయసేకరణ చేపట్టగా, బట్టి కార్మికులు ఇక్కడ పని చేయమని ఆవేదన వ్యక్తం చేశారని,వారిని బట్టి యజమానులు చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపరన్నారు,స్థానిక ఎస్ఐ విజయ్ కృష్ణ ఆధ్వర్యంలో 79 మంది కార్మికులను వారి స్వరాష్ట్రానికి తరలించారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రాంచందర్, విఆర్ఓ పెంటయ్య,ప్రభాకర్, మహిళా కార్మికులు తదితరులు పాల్గొన్నారు..

రేషన్ డీలర్ల ప్రాణాలను కాపాడండి:మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క వినతిపత్రం

మధిర ఏప్రిల్ 30, ప్రజాపాలన ప్రతినిధి:మధిర ఎమ్మెల్యే బట్టి విక్రమార్క కలిసిన డీలర్లుఐరీష్ విధానాన్ని కొన్ని రోజులపాటు నిలిపివేయాలి సీఎల్పీ నేత బట్టి విక్రమార్కు కి వినతిపత్రం సమర్పించిన రేషన్ డీలర్స్తెలంగాణ రేషన్ డీలర్ల సంఘం జాయింట్ సెక్రటరీసుంకర రామారావుతెలంగాణ రాష్ట్రంలో కరోనా ఉధృతంగా ఉన్న ఈ సమయంలో ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తూ,ఈసమయంలో ప్రజలకు నిత్యావసరాలు పంపిణీ చేసే రేషన్ డీలర్లకు ప్రభుత్వం భద్రత కల్పించాలి ఐరిష్ వలన ఒకరికొకరికి కరోనా వ్యాప్తి చెందే అవకాశం ఎక్కువగా వున్న కారణంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్న బియ్యం సరఫరా చేయడం చాలా కష్టంగా మారింది రేషన్ డీలర్లకు కుటుంబాలు ఉన్నాయి వారి ప్రాణాలకు కరోనా వలన ముప్పు ఉంది ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో 42 మంది రేషన్ డీలర్లు కరోనాతో మరణించారు ప్రభుత్వం మరియు మధిర స్థానిక ఎమ్మెల్యే స్థానిక సీఎల్పీ నేత బట్టివిక్రమార్క గారు ,తీసుకోవాలని మనవిచేస్తు అదేవిధంగా కరోనా విజృంభిస్తున్న సమయంలో ఐరీష్ విధానాన్ని కొన్ని రోజులు నిలిపివేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు ఈ విషయంపై సీఎల్పీ నేత భట్టి విక్రమార్క స్పందిస్తూ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి

గంగుల కమలాకర్ తో ఫోన్లో మాట్లాడి సమస్యను వివరించారు వీటిపై త్వరలో అమలు చేస్తామని హామీ ఇచ్చారు.

ఉపాధి కూలీలు సమస్యలు పరిష్కరించాలి:తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం

ఏప్రిల్ 30, ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా గ్రామ పంచాయతీ కార్యదర్శులకు కూలీల సమస్యలపై వినతి పత్రాలు అందజేయడం జరుగుతుందని సంఘం జిల్లానాయకులుమందాసైదులుతెలియజేశారుడిమాండ్ఉపాధి రోజువారి కూలి కనీసం 600 రూపాయలు ఇవ్వాలి ప్రతి వ్యక్తికి 200 పని దినాలు కల్పించాలితెల్ల రేషన్ కార్డ్ ఉన్న ప్రతి కుటుంబానికి నెలకు 7500 రూపాయలు కరోనా సహాయం 50 కిలోల బియ్యం మరియు నిత్యావసరాలు అందజేయాలిపని ప్రదేశంలోనే కూలీలకు వ్యాక్సిన్ నిర్వహించాలి.పై డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఏ రోజు నాగవరప్పాడు గ్రామ పంచాయతీ కార్యదర్శి గారికి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి ఓట్ల శంకర్రావు అధ్యక్షులు ఉద్దండ సాహెబ్ముచ్చు నాగేశ్వరరావు మరియు పాల్గొన్నారు

మండలంలో 21 మందికి కరోనా

వలిగొండ ఏప్రిల్ 30, ప్రజాపాలన ప్రతినిధి:మండల పరిధిలోని వేములకొండ,వర్కట్ పెల్లి,వలిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో బుధవారం 142 మందికి కరోనా ర్యాపిడ్ పరీక్షలు నిర్వహించగా అందులో 21 మందికి పాజిటివ్ నిర్ధారణ అయిందని,వారికి కరోనా పట్ల తీసుకోవాలిసిన జాగ్రత్తలు తెలిపి,వారిని హోమ్ క్వారెంటైన్ చేశామని డాక్టర్ సుమన్ కళ్యాణ్ తెలిపారు.

కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసినఎం.పి.పి లక్ష్మి, జడ్.పి.టి.సి సుధారాణి

వెల్గటూర్, ఏప్రిల్ 30 (ప్రజాపాలన ప్రతినిధి) : వెల్గటూర్ మండలములోని 19 గ్రామ పంచాయతీలకు 32 మంది లబ్ధిదారులకు 32.03712 ఇట్టి రూపాయల చెక్కులను శుక్రవారం రోజు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎం.పి.పి కునమల్ల లక్ష్మీ లింగయ్య, జెడ్.పి.టి.సి. బి. సుధారాణి రామస్వామి పంపిణీ చేసినారు. ఎం.పి..టి.సి.ల ఫోరం అధ్యక్షులు పోడెటి సత్యం గౌడ్, తె.రా.స మండల శాఖ అధ్యక్షులు చల్లూరి రామచంద్ర గౌడ్, ప్రధాన కార్యదర్శి సింహాచలం జగన్, మండల తహసీల్దార్ ఎం రాజేందర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుద్దాల స్వామి సర్పంచులు, ఎం.పి.టి.సి.లు లబ్ధిదారులు పాల్గొన్నారు.

ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. బిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

కడమంచి నారాయణ దాస్	–	చేవెళ్ల	–	9849526878
డి. వరప్రసాద్	–	తెల్లాపూర్	–	9553999990
గణేష్	–	బాలాపూర్	–	7993047109
నరోత్తమ్‌రెడ్డి	–	మేడిపల్లి	–	9346970159
వెంకటచారి	–	మందమర్రి	–	9440868581
వెంకటస్వామి	–	మంచిర్యాల	–	9515048103
టి. సురేష్‌చారి	–	ఆసిఫాబాద్	–	9000983108
అన్వర్ బాషా	–	కుత్బుల్లాపూర్	–	7993047109
కళ్యాణ్ సి.ఎం.	–	కూకట్‌పల్లి	–	7842672389
ఎం. గైబులు	–	వికారాబాద్	–	9704570475
శైలజ	–	శేర్లింగంపల్లి	–	8919627871
సత్య కిషోర్	–	సిద్దిపేట	–	6309723472

కోవిడ్ బారిన పడిన కుటుంబాలను ఆదుకోవాలి

రాష్ట్ర బలహీన వర్గాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎస్.వెంకట్ రాములు

వికారాబాద్ ఏప్రిల్ 30, ప్రజాపాలన ప్రతినిధి: కోవిడ్ 19 నిర్మూలనకు పకడ్బందీ నివారణ చర్యలు చేపట్టాలని రాష్ట్ర బలహీన వర్గాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎస్.వెంకట్ రాములు కోరారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ మోతిలాల్ కు బలహీన వర్గాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కోవిడ్ 19 నిర్మూలించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కోవిడ్ బారినపడిన కుటుంబాలకు నిత్యావసర సరుకులు సరిపోయేంత ఇవ్వాలని కోరారు. ప్రజలందరికీ ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. అసంఘటిత కార్మికులకు ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు కార్మికులకు ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగులకు ప్రైవేటు ఉద్యోగస్తులకు ప్రతి నెల నెల వేతనాలు ఇవ్వాలని పేర్కొన్నారు. అన్ని వయసుల వారికి వ్యాక్సిన్ ఇంటింటికి తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు అన్ని రకాల టెస్టులు ఉచితంగా చేయాలని అన్ని ప్రైవేటు ఆసుపత్రులను ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకొని కోవిడ్ బారినపడిన ప్రజలందరికీ ఉచితంగా వైద్యం అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రైవేటు ఆస్పత్రులలో కరోన పేషెంట్ల వద్ద టెస్టుల పేరుతో ఇంజక్షన్ల పేరుతో లక్షల రూపాయలు వసూలు చేయడం అమానుషమని అన్నారు. పలు కుటుంబాలను వీధి పాలు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అటువంటి ఆసుపత్రులను సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మాత్రమే చికిత్స అందించాలని కోరారు. వేయి జనాభాకు ఒక నోడల్ ఆఫీసర్ ను నియమించి ఆ అధికారి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. బలహీన వర్గాల సంక్షేమ సంఘం ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్యాట శంకర్, రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి వడ్ల అమరేశ్వర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ శ్రీనివాస్, రాజేందర్ వికారాబాద్ జిల్లా నాయకులు రాజ్జేందర్ పాల్గొన్నారు.

వెల్గటూర్ మండల కేంద్రం లో కరోనా నియంత్రణ చర్యలు:సర్పంచ్ మెరుగు మురళి గౌడ్

వెల్గటూర్, ఏప్రిల్ 30 (ప్రజాపాలన ప్రతినిధి) : వెల్గటూర్ మండల కేంద్రంలో కరోనా నియంత్రణలో భాగంగా ఒకే రోజు గ్రామంలోని మురికి కాలువలోని చెత్తాచెదారాన్ని తొలగించినట్లు శుక్రవారం వెల్గటూర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని వాడ వాడ లో ని పిచ్చి మొక్కలు తొలగించి మురికి కాలువలో పేరుకుపోయిన చెత్త చెదారాన్ని ప్రత్యేకంగా 26 మంది దిననరి కూలీలతో చెత్తను తొలగింప చేసినట్లు ఆయన వివరించారు. గ్రామంలో కరోనా వ్యాధి ప్రబలకుండా క్లోరినేషన్ చేస్తూ ప్రజలను ఎప్పటికప్పుడు సామాజిక దూరం పాటిస్తూ మాస్కులు ధరించే ఈ విధంగా సూచనలు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కరోనా నియంత్రణ లో భాగంగానే వారి సంతా రద్దు చేసినట్లు ఆయన తెలిపారు. గ్రామంలో మధ్యాహ్నం ఒంటిగంట నుండి స్వచ్ఛందంగా అన్ని షాపులు బందు చేస్తూ గ్రామపంచాయతీ పాలకవర్గం గతంలోనే ఏకగ్రీవ తీర్మానం చేసి అమలు చేస్తున్నట్లు మురళి గౌడ్ తెలియజేశారు. ఉప సర్పంచ్ గుండేటి సందీప్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు కార్యదర్శి శేఖర్, పారిశుద్ధ సిబ్బంది గ్రామస్తుల సహకారం తో కరోనా వైరస్ ప్రబలకుండా చర్యలు తీసుకున్నట్లు అందరూ సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

యస్ ఐ ఉదయ్ కుమార్ కి వాసవి క్లబ్ మరియు రాజకీయ నాయకులు ప్రముఖులు తరపున హార్ధిక శుభాకాంక్షలు

ఏప్రిల్ 30, ప్రజాపాలన ప్రతినిధి:మధిర రాజకీయ నాయకులు ప్రముఖులుమధిర టౌన్ పోలీస్ స్టేషన్ నందు యస్ ఐ గా విధులు నిర్వహిస్తున్న ఉదయ్ కుమార్ గారికి సి ఐ గా ప్రమోషన్ వచ్చిన సందర్భంగా వారికి మధిర వాసవి క్లబ్ తరపున యూత్ అధ్యక్షులు చల్లా సత్యనారాయణ గారు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. లాక్ డౌన్ సమయంలో కోవిడ్ విధులు నిర్వహిస్తున్న వాలంటీర్స్ కి వాసవి క్లబ్ తరపున 45 రోజుల పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం లో టౌన్ యస్ ఐ గారు వాసవి క్లబ్ సభ్యులకు ఎంతో సహకారం అందించారు. ప్రజా శ్రేయస్సు కొరకు నిరంతరం కృషి చేస్తూ వారి ఉద్యోగం లో మరిన్ని పదోన్నతులు పొంది ఎన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. అభినందనలు తెలిపిన వారిలో రాజకీయ నాయకులు వేముల న%ఎ%వీన్, వందనపు శ్రీనివాస్, చేడే అయ్యప్ప, ఆర్టీసి కృష్ణ మూర్తి . రంగి శెట్టి కోటేశ్వరావు ఆళ్లకృష్ణ సూరం శెట్టి కిషోర్ లంక కొండయ్య శంకరాచారి గడ్డం శ్రీనివాసరావు కోమటిరెడ్డి శ్రీనివాసరావు పాటిబండ్ల సత్యం బాబు చిరు వ్యాపారం సంఘ అధ్యక్షులు పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు వాకర్స్ అధ్యక్షులు ఇరుకుల్ల బాలకోటి సుధాకర్ మధుర సేవా సమితి అధ్యక్షులు ప్రసాద్ కిరాణా అధ్యక్షులు వేముల తిరుపతిరావు జయకర్ మొండి తోక అదేవిధంగా వార్డ్ కౌన్సిలర్ వివిధ పార్టీ నాయకులు సంఘాలు అందరూ కలిసి ఉదయ్ గారికి శుభాకాంక్షలు తెలుపుతూ వారికి వారి కుటుంబానికి ఆ దేవుడు నిండు నూరేళ్ళు ఆయుష్షు ఇవ్వాలని వారు తెలిపారు

మధిర నియోజకవర్గం లో కోవిడ్ టెస్ట్ లను పెంచాలి:బెజవాడ రవి సిపిఐ పట్టణ కార్యదర్శి

మధిర ఏప్రిల్ 30, ప్రజాపాలన ప్రతినిధి:మధిర మున్సిపాలిటీ పరిధిమధిర నియోజకవర్గకేంద్రం లో అలాగే అన్ని మండలాలలో కరోనాను గుర్తించే పరీక్షలు పెంచాలని, అలాగే వేక్సిన్ ను కూడా నిరంతరాయంగా ప్రజలకు వేసేవిధంగా స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులపై ఒత్తిడి పెంచి నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు కల్పించాలని బెజవాడ రవి డిమాండ్ చేశారు. రోజు రోజుకీ కరోనా కేసులు పెరుగుతున్నా మండలాల లోని మోనటరింగ్ చేయవలసిన అధికారుల టీమ్ లు పర్యవేక్షణ లోపం వల్లే మండలాలలో మధిర పట్టణంలో కేసులు పెరగటానికి కారణం అని విమర్శించారు. కోవిడ్ టెస్టులు చేయించు కొనేవారు వ్యాక్సిన్ వేయించుకొనేవారు ఒకే దగ్గర గుమికూడటం వలనకూడా వ్యాధి ప్రాబలాటానికి ప్రధాన కారణం అని %ణవీనూ% గారి దృష్టికి తీసుకువెళ్లినా ఇంతవరకు పట్టించుకోకపోవడం చూస్తుంటే మధిర నియోజకవర్గం పట్ల జిల్లా అధికారుల వైఖరి అర్థం అవుతుంది.అలాగే మధిర నియోజకవర్గ అభివృద్ధి కి పాటుపడుతున్న ఖమ్మం జిల్లా పరిషత్ చేర్మన్ లింగాల కమల్ రాజు గారు, మధిర శాసన సభ్యులు భట్టి విక్రమార్క గారు జిల్లా వైద్య అధికారులతో మాట్లాడి తక్షణమే మధిరలో క్వారాంటేన్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని కోరినారు.

కరోనా నివారణ కోసం సోడియం హైపోక్లోరైట్ పిచికారి

మేడిపల్లి, ఏప్రిల్ 30, ప్రజాపాలన ప్రతినిధి:కరోనా నివారణ ముందస్తు చర్యల్లో భాగంగా రామంతపూర్ డివిజన్లోని నెహ్రూ నగర్, శారద నగర్ తదితర కాలనీలలో స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు సోడియం హైపో క్లోరైడ్ పిచికారి చేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రభుత్వాల నిబంధనలు పాటిస్తూ, కరోనా నివారించడంలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. ముఖానికి మాస్కులు, సామాజిక దూరం పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీజేపీ అధ్యక్షులు బండారు వెంకట్ రావు, ప్రధాన కార్యదర్శులు సంకూరీ కుమారస్వామి, బీజేపీ నాయకులు ఉలుగోండ నారాయణ దాస్, తాళ్ళ బాలకృష్ణ, గంట పాక మాణిక్యం, వెంకట్ రెడ్డి, కాపర్థి మోహనకృష్ణ, రాచర్ల సునీల్ కుమార్, లింగం తదితరులు పాల్గొన్నారు.

కోవిడ్ కేర్ సెంటర్ కు 43వేలు విరాళం

మేడిపల్లి, ఏప్రిల్ 30, ప్రజాపాలన ప్రతినిధి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొవిడ్ కేర్ సెంటర్ కు దాతలు శ్రీరంగం మనోజ్ కుమార్ 20 వేలు మరియు శరత్ బాబు 23,220 వేల రూపాయలను మేయర్ జక్క వెంకట్ రెడ్డి సమక్షంలో కోవిడ్ కేర్ సెంటర్ కు అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ కరోనా కట్టడికి ప్రభుత్వం అన్నీ రకాల చర్యలు చేపడుతుందని పేర్కొన్నారు. కరోనా వైరస్ విజృంభిస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు, ప్రభుత్వం సూచించిన కోవిడ్ నియమాలు పాటిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ సీనియర్ నాయకులు పప్పుల అంజిరెడ్డి, మాడుగుల చంద్రారెడ్డి, ఏనుగు మనోరంజన్ రెడ్డి పాల్గొన్నారు.

వెల్గటూర్ ప్రభుత్వ వైద్యశాల ను సందర్శించినజగిత్యాల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్

వెల్గటూర్, ఏప్రిల్ 30 (ప్రజాపాలన ప్రతినిధి) : వెల్గటూర్ ప్రభుత్వ ఆసుపత్రిని చేసిన జగిత్యాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సందర్శించి కరొనా వ్యాక్సిన్ టీకా పక్రియ ఏ విధంగా జరుగుతుంది అని ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ రమేష్ ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కరోనా నిర్ధారణ టెస్టింగ్ కిట్లు పెంచాలని ప్రభుత్వం వెంటనే అధిక సంఖ్యలో అంబులెన్స్ సౌకర్యాలు పెంచే విధంగా మంత్రి కొప్పుల ఈశ్వర్,జిల్లా కలెక్టర్ ను మరియు జిల్లా వైద్యాధికారులను ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మురళి గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి,ఉపసర్పంచ్ గుండేటి సందీప్ రెడ్డి, బందెలా ఉదయ్ గౌడ్, గంధ్ర శ్రీకంత్ రావ్, గుమ్ముల అజాయ్ పాల్గొన్నారు.

వ్యాక్సిన్ పై రాజకీయాలా...?

వరస లాక్ డౌన్ లు , కఠిన కర్ఫ్యూలకు దేశం సిద్ధమవుతోంది. ఇప్పటికే మహారాష్ట్ర, ఢిల్లీ, కర్ణాటక లాక్ డౌన్ లు పాటిస్తున్నాయి. దాదాపు ఏడెనిమిది రాష్ట్రాల్లో రాత్రుళ్లు కర్ఫ్యూ అమలు అవుతోంది. మరోవైపు సమాఖ్య వ్యవస్థగా ఉన్న భారత్ లో తంపులు పెట్టేందుకు రాజకీయ పార్టీలు తెగిస్తున్నట్లుగా కనిపిస్తోంది. తెలుగు రాష్ట్రాలకు ఆక్సిజన్ ఆపేయాలని తమిళనాడు ముఖ్యమంత్రి కోరడం విడ్డూరం. దాయాదుల తరహాలో అనాయ, స్వార్థంతో రగులుతున్నాయి రాష్ట్రాలు. తమ వైఫల్యాలను వేరే కోణంలోకి మళ్లించేందుకు నాయకత్వాలు తెలివైన ఎత్తుగడలు వేస్తున్నాయి. ఇదొక ప్రమాదకరమైన సంకేతం. తమ కష్టాలకు ఇరుగుపొరుగు రాష్ట్రాలే కారణమని నిందించేందుకు సిద్ధమవుతున్నాయి. ఆయా రాష్ట్రాల కారణంగానే తమ ప్రాంతాల్లో వ్యాధి ప్రబలిందనే సాకులు వెదుకుతున్నాయి. ప్రతి పనిలోనూ క్రెడిట్ తన ఖాతాలోనే పడాలని కోరుకునే ప్రధానమంత్రి, ఆయనపై వ్యక్తిగతంగా కక్ష కట్టిన ప్రతిపక్షాలు కలిసి దేశంలో అసలు సమస్యను మరుగున పెడుతున్నాయి. వాక్సిన్లు, అత్యవసర ఉపకరణాలు రాజకీయ ప్రాధాన్యతలతో పంపిణీ అవుతున్నాయంటూ కేంద్రంపై రాష్ట్రాలు ధ్వజమెత్తుతున్నాయి. ఇది చాలా బాధాకరమైన అంశం. ఏ ప్రాతిపదికన వైద్య సరఫరాలలో వ్యత్యానం పాటిస్తున్నారో చెప్పేందుకు కేంద్రం ఇంతవరకూ ప్రయత్నించలేదు. దీనివల్ల ప్రజల్లో అపోహలు తలెత్తుతాయి. దాని ప్రభావం దీర్ఘకాలం ఉంటుంది. నిజంగానే తాము అధికారంలో లేని రాష్ట్రాల పట్ల వివక్ష పాటిస్తుంటే అంతకంటే దేశద్రోహం మరొకటి ఉండదు. పారదర్శకంగా ప్రభుత్వం ఎప్పటికప్పుడు ప్రకటనలు చేయాల్సిన అవసరం ఉంది. ఇంతటి తీవ్ర వివత్తును గతంలో ఎదుర్కొన్న అనుభవం లేకపోవడం కారణంగా ప్రభుత్వాలు వలాయనం వదిస్తున్నాయి. తప్పనిసరి చర్యలను తీసుకుంటున్నారు. ఇవి తాత్కాలికమే తప్ప పూర్తి స్థాయి అదుపుకు సరిపోవని వైద్యరంగం ఘోషిస్తోంది. గడచిన రెండు దశాబ్దాలుగా ప్రభుత్వాలు ప్రయివేటు వైద్యాన్ని ప్రోత్సహిస్తూ తమ బాధ్యత తప్పించుకుంటూ వచ్చాయి. ఫలితం ఇప్పుడు కనిపిస్తోంది. తీవ్ర అంటురోగాలు ప్రబలినప్పుడు ప్రయివేటు ఆసుపత్రులు యథేచ్ఛగా దోపిడీకి తెరతీస్తాయన్న వాస్తవం కళ్లముందు నిలిచింది. ఆరోగ్యశ్రీలు ఇతర సేవల పేరిట ప్రయివేటు ఆసుపత్రులకే నిధులు చెల్లించడం దశాబ్దకాలంగా తెలుగు రాష్ట్రాల్లో అమలవుతోంది. పైకి చూస్తే ఇది పేదలకు కార్పొరేట్ వైద్యం అందించినట్లు కనిపించినా ప్రభుత్వ ఆసుపత్రుల సేవలు కుచించుకుపోవడానికి కారణమైంది. ప్రయివేటు వైద్య రంగంపై సర్కారీ నియంత్రణ అసాధ్యమైన స్థితికి చేరుకుంది. ప్రభుత్వాల పెద్దలే తమకు తెలిసిన వారి కోసం కార్పొరేట్ ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారు. రికమెండేషన్లు చేస్తున్నారు. ప్రభుత్వ వైద్యం అంటే అగ్రనాయకులకు, నాయకులకు నమ్మకం లేకుండా పోయింది. గతంలో నరసింహన్ గవర్నర్ గా ఉన్నప్పుడు గాంధీ ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని ఆదర్శంగా నిలిచారు. అటువంటి ఉదాహరణలిప్పుడు కావాలి. వైద్య రంగంలో రాజకీయ ప్రమేయం సాధ్యమైనంత వరకూ తగ్గాలి. ఈ రంగంలో లబ్ధ ప్రతిష్టులైన వారితో కమిటీలను ఏర్పాటు చేసి , వారిచ్చే సూచనల మేరకే నిర్ణయాలు తీసుకోవాలి. దానిని బహిరంగ పరచాలి . కానీ ఏం చేసినా తమకే లబ్ధి చేకూరాలనే తాపత్రయంతో నాయకులు నిపుణుల సలహాలు, సూచనలను ప్రాచుర్యంలోకి తేవడం లేదు. కేంద్ర, రాష్ట్ర స్థాయుల్లో వైద్య నిపుణుల బృందాలే కరోనా కట్టడికి చర్యల ప్రణాళిక రూపొందించాలి. దానిని వారే ప్రకటించాలి. అప్పుడే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య నెలకొన్న అపోహలు, అనుమానాలు తొలగి పోతాయి. రాష్ట్రాల మధ్య విభేదాలు తగ్గుతాయి. వాక్సిన్లు పంపిణీ వంటి వాటిని సాధికారికంగా, పారదర్శకంగా చేయడానికి వీలవుతుంది. ప్రధాని, ముఖ్యమంత్రులు తమ రాజకీయ పాత్రను పక్కనపెట్టి ఇటువంటి సంక్షోభ సమయంలో ఫెసిలిటేటర్ పాత్రను పోషించాలి. వైద్య రంగానికి అవసరమైన నిధులు, ఉపకరణాలు సమకూర్చడానికే పరిమితమవ్వాలి. నిర్ణయాలు, అమలు నిపుణులకే అప్పగించాలి. అమెరికా వంటి పాశ్చాత్య దేశాల్లో ఈ విషయంలో కొంత మెరుగైన పద్ధతులు అమలు చేస్తున్నారు. భారత్ లో ఆ చొరవ కొరవడింది. ఆక్సిజన్ ప్లాంట్ల ఏర్పాటు, వాక్సిన్ల ఉత్పత్తి అన్నిటికీ రాజకీయ నిర్ణయం తప్పనిసరి అన్నట్లు రెడ్ టేపిజం అమలు చేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగాల్లో నిజాయతీ పరులే లేరా ? అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. ప్రతి రాష్ట్రంలోనూ పది మంది ఐ ఎ ఎస్, ఐపీఎస్ లతో కూడిన పర్యవేక్షణ బృందాలను , వైద్య నిపుణులతో కూడిన కార్యాచరణ బృందాలను ఏర్పాటు చేసి నిత్యం నిఘా పెట్టి నిర్ణయాలు తీసుకుంటూ ఉంటే పరిస్థితులు మెరుగు పడతాయి. ఆయా బృందాలకు అవసరమైన అధికారాలు కల్పించాలి. కేంద్రం వద్ద సైతం ఆయా రాష్ట్రాల లో పనిచేసే బృందాలకు మార్గదర్శకత్వం వహించే సీనియర్ అధికారుల బృందం పనిచేసేలా చూడాలి. ఇటువంటి విపత్కర పరిస్తితుల్లో రాజకీయ నాయకుల హడావిడి తగ్గితే మంచిది. అయితే మన వ్యవస్థలో ఉన్న లోపం నాయకుల ప్రచార పటాటోపం. అధికారులకు మంచి పేరు రావడాన్ని నాయకులు సహించలేరు. తమను మించి అధికారం చెలాయించడాన్ని ఒప్పుకోరు. ప్రజలకు, అధికారులకు మధ్య తాము కచ్చితంగా అనుసంధానంగా ఉండాల్సిందేననుకుంటారు. అందుకే అధికారులు సైతం పూర్తి స్థాయి చిత్తశుద్ధి కనబరచరు. మే నెల అత్యంత కీలకమని వైద్య రంగ నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికే ఇరుగు పొరుగు రాష్ట్రాల మధ్య, కేంద్రానికి, రాష్ట్రాలకు మధ్య అనుమానాలు తలెత్తుతున్నాయి. స్పర్థలు పెరుగుతున్నాయి. ఇవి విషమించకముందే యుద్ధప్రాతిపదికన పనిచేసే తటస్థ యంత్రాంగాన్ని సిద్ధం చేసి రాజకీయ నాయకత్వాలు తమ పాత్రను కుదించుకుంటే మేలు.

ఈ పాపం ఎవరిది?

ఓ యువకుడు ముంబైలో కరోనా బారినపడి చావు బతుకుల్లో ఉన్న తన తల్లిని రక్షించుకోవడానికి విధి లేని పరిస్థితుల్లో ఆక్సిజన్ సిలిండర్ దొంగిలించిన ఘటన చూస్తే ఓ విషయం గుర్తుకు వస్తున్నది. నలభై ఏండ్ల కిందట ఎన్టీఆర్ హీరోగా నటించిన 'నేరం నాది కాదు ఆకలిది' సినిమాలో ఓ మహిళ ఆకలికి తట్టుకోలేక రొట్టె ముక్కను దొంగిలిస్తే చుట్టూ ఉన్నవాళ్లు ఆమెను దోషిని చేసి రాళ్లతో కొట్టడం అప్పటివాళ్లకు గుర్తుండే ఉంటుంది. దిక్కులేని పరిస్థితుల్లో తల్లిని బతికించు కోవడానికి ఆక్సిజన్ సిలిండర్ దొంగిలించిన యువకుడు నేరస్తుడా? కరోనా ఫస్ట్ వేవ్‌లో అమెరికా సహా అభివృద్ధి చెందిన దేశాలన్నీ చేతులెత్తేస్తే, ధైర్యంగా నిలబడింది భారత్. అమెరికా, ఇంగ్లండ్ లాంటి దేశాలకు కూడా క్లోరోక్విన్ మాత్రలందించి సాయం చేసింది. కానీ ఏడాది తిరిగేసరికి సీన్ రివర్సయింది. కరోనా సెకండ్ వేవ్ భారత్‌ను బలంగా తాకింది. మిగతా దేశాలు భారత్‌పై సానుభూతి వ్యక్తం చేసే పరిస్థితి వచ్చింది. పాక్, బంగ్లా లాంటి దేశాలు కూడా సాయం అందిస్తామంటూ ముందుకొస్తున్న స్థితి పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతున్నది. అసలేమైంది..? ఉన్నట్టుండి భారత్ ఎందుకు ఇంత బేలగా మారింది. ఈ పరిస్థితి ఎందుకు ఏర్పడింది? ఎంతో మంది మేధావులు, ప్రముఖ వైద్యులు, శాస్త్రవేత్తలు, ప్రపంచాన్ని మెప్పించే పాలకులు ఉన్న భారతదేశం ఇంత దీనస్థితిలోకి జారిపోవడం ఊహించలేని పరిణామం. ఇది స్వయంకృతాపరాధం కాదా? దేశంలో అనేకచోట్ల, అందులోనూ ఉత్తరాదిలో బెడ్లు దొరకక దవాఖానల చుట్టూ తిరుగుతున్న పేషెంట్లు కొందరైతే, వారి బంధువులు, రెమ్‌డెసివిర్, తోసిలిజుమాబ్ ఇంజెక్షన్లు దొరకక ప్రాణ భయంతో ఎంత డబ్బైనా ఖర్చుచేసి కొంటామంటూ తెలిసినవాళ్ల ద్వారా వాకబు చేస్తున్నవారు మరికొందరు. ఢిల్లీ, ముంబై, యూపీల్లో తీవ్ర లక్షణాలతో ఉన్నవారు ఆక్సిజన్ దొరకక కండ్లముందే కాటికి ప్రయాణం కడుతుంటే ఏమీ చేయలేక నిస్సహాయ స్థితిలో ఉండిపోవాల్సిన హృదయవిదారకమైన పరిస్థితులు. దేశమంతా ఒక భయానకమైన వాతావరణం నెలకొని ఉన్నది. ఎప్పుడేం జరుగుతుందో తెలియక ప్రాణ భయంతో భీతిల్లుతున్న ప్రజలకు మనోధైర్యాన్ని నింపడంలో, తక్షణ అవసరాలకు వైద్య సహాయం అందించడంలో కేంద్ర ప్రభుత్వ వైఖరి ఆశించిన స్థాయిలో లేదు. కరోనా మహమ్మారి దేశాన్ని కబలిస్తుంటే, రాష్ట్రాలు కూడా అన్ని పనులు పక్కనపెట్టి ఈ వైరస్ బారి నుంచి ప్రజలను ఎలా రక్షించుకోవాలో తెలియక అతలాకుతలమవుతున్నాయి. పరిస్థితి ఇంత తీవ్రంగా ఉన్నా కరోనా కట్టడికి ఇప్పటివరకు కేంద్రం ఒక సరైన జాతీయ విధానాన్ని రూపొందించలేకపోయింది. ఇదే విషయంపై ఢిల్లీ హైకోర్టు కేంద్రాన్ని ప్రశ్నించింది. ప్రజలు చనిపోతుంటే కూడా పట్టించుకోరా? అని మందలించింది. ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం లాక్‌డౌన్‌లు ప్రకటించుకుంటుంటే ఇది కేవలం రాష్ట్రాలకు సంబంధించిన సమస్య మాత్రమేనా! కేంద్రానికి సంబంధం లేదా అనే ప్రశ్న ఉత్పన్నమవుతున్నది. చప్పట్లు కొట్టడం, లైట్లు వెలిగించడం తర్వాత కరోనాపై పోరాటంలో దేశాన్ని ఉద్యుక్తపరిచే చర్యలు మళ్లీ కేంద్రం ఇంతవరకు చేపట్టలేదు. రాష్ట్రాలకు వైద్య సహాయం అందించడంలో కూడా కేంద్రం వివక్ష చూపుతున్నది.

రెమ్‌డెసివిర్ ఇంజెక్షన్లు రాష్ట్రాలకు పంపిణీ చేసిన విధానం కూడా సరిగా లేదు. జనాభా ప్రాతిపదికన పంపాల్సిన మందులు గుజరాత్‌కు ఎక్కువగా తెలంగాణకు తక్కువగా పంపడం చూస్తే తెలంగాణ ప్రజలు భారతదేశ పౌరులు కాదా?, వారి ప్రాణాలను రక్షించాల్సిన బాధ్యత కేంద్రానికి లేదా అనే ప్రశ్న ఉద్భవిస్తున్నది. వ్యాక్సిన్‌తో పాటు, మందులన్నీ కూడా తన గుప్పిట్లోనే పెట్టుకున్న కేంద్రం ప్రజలు ఆక్సిజన్ అందక చనిపోతుంటే, ఆ వైఫల్యాన్ని రాష్ట్రాల మీద రుద్దాలని చూస్తున్నది. కేంద్రానికి ముందుచూపు లేని కారణంగా ఈ రోజు మూడు వేల రూపాయల ఖరీదు చేసే రెమ్‌డెసివిర్ ఇంజెక్షన్ బ్లాక్ మార్కెట్‌లో రూ.30 వేలు పెట్టి కొనాల్సి వస్తున్నది. 45 ఏండ్లకు పైబడిన వారికి ఇప్పటికే వాక్సిన్ సరిగా అందడం లేదు. మే 1 నుంచి 18 ఏండ్లు పైబడిన వారికి కూడా వ్యాక్సిన్ ఇస్తామన్న కేంద్ర ప్రభుత్వం ఎలా ఏర్పాట్లు చేయగలుగుతుంది! రాష్ట్ర జనాభా ఎన్నో రెట్లు పెరిగినప్పటికీ వైద్యులు, వైద్య సిబ్బంది మాత్రం ఆ నిష్పత్తిలో పెరగకపోవడంతో దశాబ్దాలుగా వైద్యుల మీద, సిబ్బంది మీద పని ఒత్తిడి విపరీతంగా ఉండేది. రాష్ట్ర ఏర్పాటు తర్వాత కొత్తగా మెడికల్ కాలేజీలను ఏర్పాటుచేయడంతోపాటు భోధనాస్పత్రుల్లో ఏకబిగిన 109 యూనిట్లను కొత్తగా ఏర్పరిచారు. ఒక్కొక్క యూనిట్‌లో ఒక ప్రొఫెసర్, ఒక అసోసియేట్ ప్రొఫెసర్, ఇద్దరు అసిస్టెంట్ ప్రొఫెసర్లు.. తగిన సిబ్బంది ఉంటారు. అదేవిధంగా వైద్య విధాన పరిషత్‌లో దాదాపు 4500 మంది వైద్యులు, వైద్య సిబ్బందిని కొత్తగా ఏర్పాటుచేశారు. మాతా శిశు సంరక్షణ కోసం ఏర్పాటుచేసిన కేసీఆర్ కిట్ పథకం ఎంతగా ప్రభావం చూపెడుతున్నదో, ఏ రకంగా పేద ప్రజల జీవితాలతో పెనవేసుకపోయిందో వేరే చెప్పనవసరమే లేదు. రాష్ట్రంలో పలుచోట్ల డయాలసిస్ సెంటర్లు ఏర్పాటుచేసి నెలకు రూ. 25 వేలు ఖర్చుచేసి వైద్యం చేయుంచుకునే స్తోమత లేక ప్రాణాలు కోల్పోతున్న పేదవారికి ఉచితంగా వైద్యం అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌ది. బస్తీ దవాఖానల ఏర్పాటు ప్రజలకెంతో ఉపయోగకరంగా మారింది. ఇవన్నీ కండ్ల ముందు కనబడుతున్న వాస్తవాలు. వేర్వేరు అవసరాల కోసం చేసుకున్న ఏర్పాట్లన్నీ ఇప్పుడు కొవిడ్ సంక్షోభంలో ఎంతో ఉపయోగపడుతున్నాయి. రాష్ట్రం చేతిలో లేని కొన్ని అంశాల కారణంగా ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తున్నది. తోసిలిజుమాల్, రెమ్‌డెసివిర్, టీకాలు ఇవన్నీ కేంద్రం నియంత్రణలో ఉండిపోయాయి. వాటి ఉత్పత్తి, పంపిణీ, సరఫరా వ్యవస్థల్ని సరిగా నిర్వహించడంలో కేంద్రం విఫలమవుతున్నది. విచిత్రమైన పరిస్థితి ఏమంటే.. రాష్ట్రంలో తయారవు తున్న కొవాక్సిన్ మనకే సరిగా అందటం లేదు. ఇక ఇప్పుడు అనుమతి పొందిన రష్యా వ్యాక్సిన్ స్పుత్నిక్ రాష్ట్రాలకు విడుదల చేయబోతున్నది కేంద్రం. అయితే దీంట్లో జలుబును కలిగించే వైరస్ ఉందని బ్రెజిల్ ఆ వాక్సిన్‌ను తమ దేశంలో నిషేధించినట్టుగా వార్తలొచ్చాయి. మరి ఆ విషయం తెలిసిన తర్వాత కూడా మనదేశంలో ఎంతమంది ఆ వ్యాక్సిన్ తీసుకోవడానికి ముందుకొస్తారో తెలియదు. ఇప్పటికే కొవిడ్ వల్ల, తదనంతర లాక్‌డౌన్ పరిణామాల నేపథ్యంలో దేశం ఎంతో నష్టపోయింది. మళ్లీ ఒకసారి దేశమంతా లాక్‌డౌన్‌లోకి వెళ్లాల్సిన పరిస్థితులే కనుక ఉత్పన్నమైతే దేశాభివృద్ధి ఎన్నేండ్లు వెనక్కి వెళుతుందో చెప్పడం కష్టం. కరోనా పరిస్థితి తీవ్రతకు అడ్డుకట్ట వేయాలంటే వ్యాక్సినేషన్ ఒక్కటే మార్గం గా కనిపిస్తున్నది. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా వ్యాక్సినేషన్ ప్రక్రియను వేగవంతం చేయడం, అందరికీ అందుబాటులోకి తీసుకొని రావాల్సిన అవసరం ఉన్నది. ఈ సమయంలో సీఎం కేసీఆర్ అందరికీ ఉచితంగా, పల్స్‌పోలి యో తరహాలో వ్యాక్సిన్ ఇవ్వడానికి సన్నద్ధమవుతుండ టం హర్షనీయం. ఆక్సిజన్, రెమ్‌డెసివిర్ కొరతను అధిగమించడానికి జనాభా ప్రాతిపదికన గానీ, కరోనా రోగుల సంఖ్య తీవ్రత ఆధారంగా గాని రాష్ట్రాలకు పంపిణీ చేసే విధానం అనుసరించాలి. వివిధ రాష్ట్రాల నుంచి నిపుణులను కమిటీగా ఏర్పరిచి ఈ మహమ్మారిని అధిగమించడానికి జాతీయ విధానం తీసుకరావాలి.

జిల్లా పంచాయతి రాజ్ ఇంజనీర్ తుమ్మలపల్లి జగదీశ్వర్ కు కరోనా పాజిటివ్

సంగారెడ్డి,ఏప్రిల్ 30, ప్రజాపాలన ప్రతినిధి: జిల్లా పంచాయతి రాజ్ ఇంజనీర్ తుమ్మలపల్లి జగదీశ్వర్ కు కరోనా పాజిటివ్ నిర్ధారణ అయినది. ప్రస్తుతం హోం క్వారెంటైయిన్ లో ఉన్నారు. ప్రైమరీ కాంటాక్టు అయినవారు ఎవరు ఇబ్బంది పడవలసిన పనిలేదన్నారు. తాను కోవిడ్ వాక్సిన్ రెండు విడతల డోసులు తీసుకున్నట్లు తెలిపారు. రెండవ విడత డోసు తీసుకున్న తరువాత ఇతర అనారోగ్య కారణాల వలన ఫ్యామిలీ డాక్టర్ ను సంప్రదించడం జరిగినదని. ఇతర పరీక్షలతో పాటు %ఌ-ర్రాజ=% పరీక్ష కూడా చేయించడం జరిగినది. కరోనా రెండవ డోస్ వాక్సిన్ తీసుకున్న నాలుగు రోజులకే పరీక్ష చేయడం చేత పాజిటివ్ నిర్ధారణ అయినదని ఇందుకు భయపడవలసిన పనిలేదని డాక్టర్ తేలిపారన్నారు. ఆరోగ్యం దృష్ట్యా హోం క్వారెంటైన్ లో ఉన్నట్లు తెలిసింది. కొద్దిరోజుల క్రితం ఆందోల్ పంచాయతి రాజ్ డివిజన్,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ %ూ.దీ%.భరత్ రాజ్ అనారోగ్యకారణంగా మృతిచెందడం పలువురిని ధిగ్ భ్రాంతికి గురిచేసింది. అతి కొద్ది కాలంలోనే ఒక మంచి ఇంజనీర్ ను కోల్పోయామని పలువురు నాయకులు, కాంట్రాక్టరులు ఆవేధన వ్యక్తం చేశారు. అస్వస్తతతో ఉన్నప్పటికినీ ఏ ఫైలు ఆపలేదని అందరితో కలవిడిగా ఉండేవారని తెలిపారు. దేశంలో కరోనా మహమ్మారి రెండవ దశ విజృంభిస్తుంది. బహిరంగ ప్రదేశాలలో మాస్కులు ధరించాలి, భౌతికదూరం తప్పక పాటించాలి, కరచాలనం చేయరాదు . చేతులు ఎక్కువ సార్లు నీటితో శుభ్రం చేసువాలి. కోవిడ్ వ్యాప్తి జరగకుండా అందరు ప్రభుత్వం తెలిపిన జాగ్రత్తలు సూచనలను పాటించాలి. వీటితో పాటు క్రమం తప్పకుండా నడక, యోగ, వ్యాయాయం చేయాలనీ మరియు పోషక ఆహారము తీసుకోవాలని,సి- విటమిన్ మొదలగునవి ఎక్కువ మోతాదులో తీసుకోవాలని డాక్టరులు సూచిస్తున్నారు. ఎలాంటి అనుమానాలు ఆరోగ్య సమస్యలు ఉన్న దగ్గరలోని ఆరోగ్య కేంద్రంను సంప్రదించాలి. ప్రభుత్వ ఆదేశానుసారంగా 18 సంవత్సరాల వయసు నిండిన వారు కోవిడ్ వాక్సిన్ కొరకు ఆన్లైన్ లో పేర్లను తప్పక నమోదు చేసుకోవాలి. 45 సంవత్సరాల పైబడినవారు మొదటి మరియు రెండవ కరోనా టీకా డోసులను తీసుకుంటున్నారు. 45 సంవత్సరాల పైబడినవారు ఇప్పటివరకు వరకు కరోనా టీకా తీసుకోనట్లైతే వెంటనే దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంను సంప్రదించగలరు. ఆధార్ గుర్తింపు కార్డును వెంట తీసుకోవడం తప్పనిసరి.

సైలెంట్ మోడ్ లోకి నిర్మాతలు

హైదరాబాద్, ఏప్రిల్ 30,:కరోనా పుణ్యమా అని? నిర్మాతల ప్లానింగ్ అంతా అస్తవ్యస్తమైపోయింది. బతుకులు బాగుంటే చాలు,.. అనుకుంటున్నారు జనాలు. ఇక.. సినిమాలు, షికార్లకు టైమ్ ఎక్కడిది? నిర్మాతల పరిస్థితి కూడా అలానే ఉంది. 'రేపు ఏం జరుగుతుందో' అనే భయాలే తప్ప.. సినిమాల్ని ముగించాలి, ఏదో ఓ రేటుకి అమ్ముకోవాలి? అనే తొందర ఉండడం లేదు. ఏవో కొన్ని సినిమాలు షూటింగులు జరుపుకుంటున్నాయి. అది కూడా ఓటీటీని టార్గెట్ చేసుకున్న సినిమాలు. అంతే. మిగిలినవన్నీ 'హోల్డ్' మోడ్ లోకి వెళ్లిపోయాయి. షూటింగులకు వెసులు బాటు కల్పించినా.. ఇప్పటికిప్పుడు మళ్లీ ఆ హడావుడి మొదలయ్యే అవకాశం లేదు. ఎందుకంటే.. ఈ వేసవి షెడ్యూల్ అంతా.. కలగాపులగం అయిపోయింది. మార్చి, ఏప్రిల్, మేలలో రావల్సిన సినిమాలు వాయిదా పడ్డాయి. ఒకవేళ.. కరోనా భయాలు తగ్గి, జనాలు సాధారణ జీవనానికి అలవాటు పడినా ? షూటింగులు మొదలెట్టే ఛాన్స్ లేదు. ఎందుకంటే? ఏప్రిల్, మేలలో సినిమాలు వచ్చే పరిస్థితి లేదు. జూన్ నుంచి అంతా ఓకే అనుకున్నా? ఏప్రిల్, మేలో రావాల్సిన లవ్ స్టోరీ, సిటీమార్, ఆచార్య, నారప్ప, అఖండ లాంటి సినిమాలకు ముందుగా దారి ఇచ్చేయాలి. అంటే.. ఏప్రిల్, మేలో రావల్సిన సినిమాలకు జూన్‌లో థియేటర్లు ఇవ్వగలగాలి. అలానే జూన్ లో ఫిక్సయిన సినిమాలు జులై, ఆగస్టులకు వెళ్తాయి. అలా? అనుకున్న సమయానికి, వాస్తవ పరిస్థితులకూ మధ్య ఒకట్రెండు నెలల గ్యాప్ ఉందన్నమాట. ఎప్పుడో సెప్టెంబరు, అక్టోబరున రావల్సిన సినిమాలు ఇప్పటికిప్పుడు షూటింగులు ముగించుకున్నా లాభం ఉండదు. పైగా? సినిమా పూర్తయి, విడుదల లేటయితే.. దానికిపై అవుట్ డేటెడ్ అనే ముద్ర పడిపోతుంది. అన్నిటికంటే ముఖ్యంగా వడ్డీల భారం ఎక్కువ అవుతుంది. ఫైనాన్షియర్ల నుంచి ఒత్తిడి పెరిగిపోతుంది. అందుకే నిర్మాతలెవరూ.. ఇప్పుడు షూటింగుల గురించి ఆలోచించడం లేదు. ఫిల్మ్ ఛాంబర్, రచయితల సంఘంలో ఎప్పుడూ టైటిళ్లు, కథల రిజిస్ట్రేషన్ల హడావుడి కనిపిస్తుంటుంది. స్లంప్‌లో కూడా? ఆ జోరు ఎప్పుడూ ఆగలేదు. అలాంటిది ఇప్పుడు ఆ ధ్యాసే లేదు ఎవరికీ. దాన్ని బట్టి? నిర్మాతలు ఎంత సైలెంట్ మోడ్ లోకి వెళ్లిపోయారో అర్థమవుతోంది. ఇదే పరిస్థితి ఇంకొన్నాళ్లు కొనసాగితే? చిత్రసీమ, దాన్ని నమ్ముకుని పనిచేస్తున్న కార్మికులు మళ్లీ రోడ్డున పడాల్సిన పరిస్థితులు వచ్చే ప్రమాదం ఉంది.

కుమారస్వామి కామ్...అయిపోయారే

బెంగళూర్, ఏప్రిల్ 30, :కర్ణాటకలో జనతాదళ్ ఎస్ కు ఎన్నడూ లేని కష్టాలను చూస్తుంది. ముఖ్యంగా గత రెండేళ్ల నుంచి పార్టీ పీకల్లోతు కష్టాల్లో పడిపోయింది. క్యాడర్ లో కూడా నిరాశా నిస్పృహలు అలుముకున్నాయి. ఎన్నికలకు దూరంగా ఉండటమూ ఆ పార్టీకి ఇబ్బందికరంగా మారింది. దేవెగౌడకు వయసు మీద పడటం, కుమారస్వామి కప్పగంతులతో జేడీఎస్ ప్రజలకు కూడా దూరమయిందంటున్నారు. దేవెగౌడ పార్టి పెట్టినప్పుడు ప్రాంతీయ పార్టీ. కన్నడ నాట ఒక సామాజికవర్గం బలమైన అండతో పాటు మిగిలిన సామాజికవర్గాలు కూడా అండగా నిలిచేవి. కాని ఇప్పుడు అదే పార్టీ ఉప ప్రాంతీయ పార్టీగా మిగిలిపోయింది. కేవలం అతి తక్కువ ప్రాంతాలకే పరిమితమయింది. ప్రధానంగా కుమారస్వామి 14 నెలలు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కూడా క్యాడర్ కు ఏమీ చేయలే?కపోయారన్న అపప్రధను ఎదుర్కొన్నారు. కుటుంబ పరంగా కూడా అనేక ఇబ్బందులున్నాయి. ఇక 2019లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో ఎన్నడూ లేని విధంగా కుమారస్వామి కుటుంబానికి ప్రజలు షాకిచ్చారు. దేవెగౌడ, ఆయన మనవడు నిఖిల్ గౌడ ఓటమి తో పార్టీ మరింత డీలా పడింది. దీంతో కుమారస్వామి క్యాడర్ లో ఉత్సాహం నింపేందుకు చేసిన ప్రయత్నాలు పెద్దగా ఫలించలేదు. ఎన్నికల వ్యూహకర్తగా ప్రశాంత్ కిషోర్ ను నియమించుకున్నా ఆయన ఇతర రాష్ట్రాల ఎన్నికల్లో బిజీగా ఉండటంతో ఇక్కడ దృష్టి పెట్టలేదు. ఇప్పుడు కర్ణాటకలో జరుగుతున్న మూడు ఉప ఎన్నికల్లో ఒకచోట మాత్రమే జేడీఎస్ బరిలోకి దిగింది. కన్నడ నాట మస్కి, బసవకల్యాణ అసెంబ్లీతో పాటు బెళగావి పార్లమెంటు నియోజకవర్గానికి ఉప ఎన్నికలు జరిగాయి.

సినిమాసోర్టి

సోషల్ మీడియాలో పుష్పారాజ్.. స్టోరీ వైరల్!

టాలీవుడ్ స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ – స్టార్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో పుష్ప అనే పాన్ ఇండియా మూవీ తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. అయితే ఈ మొదలైనప్పటి నుండి వార్తల్లో హాట్ టాపిక్ అవుతూనే ఉంది. అందుకు తగ్గట్టుగానే మేకర్స్ కూడా సినిమా నుండి అప్పుడప్పుడు అప్డేట్స్ పోస్టర్స్ రిలీజ్ చేస్తూనే ఉన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న ఈ సినిమా గురించి తాజాగా పలు కథనాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మరి హీరో గురించా లేక హీరోయిన్ దర్శకుడు గురించా అనుకుంటే పొరపాటే. పుష్ప స్టోరీ గురించి సోషల్ మీడియాలో కథనాలు ఊహగానాలు వ్యక్తం అవుతున్నాయి. మరి సినిమా కథ ఎలా ఉండబోతుందో కానీ ఈ రూమర్స్ మాత్రం జనాలను బాగానే అట్రాక్ట్ చేస్తున్నాయి. అయితే తాజాగా పుష్ప సినిమా కథ.. లెజెండరీ డైరెక్టర్ మణిరత్నం తెరకెక్కించిన విలన్ సినిమాకు కాపీ అని.. ఆ సినిమా కథనే స్ఫూర్తిగా తీసుకొని పుష్ప తెరకెక్కిస్తున్నారని టాక్ నడుస్తుంది. నిజానికి విలన్ సినిమా రామాయణం ఆధారంగా రావణ్ పాయింట్ ఆఫ్ వ్యూలో తెరకెక్కించారు. చెల్లిని చంపిన విలన్ ను హీరో ఎలా ఎదుర్కొన్నాడు అనేది కాన్సెప్ట్. మరి ఈ సినిమాలో కూడా పుష్పారాజ్ కు చెల్లి ఉంటుందని ఇదివరకే మేకర్స్ తెలిపారు. కానీ ఆ చెల్లి క్యారెక్టర్ ఐశ్వర్యరాజేష్ పోషిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. చూడాలి మరి ఈ సినిమాలో సుకుమార్ ఎలాంటి మ్యాజిక్ చూపిస్తాడో.. మరి నిజంగానే మణిరత్నం సినిమాను కాపీ కొట్టారా లేదా అనేది తెలియాలంటే ఖచ్చితంగా వెయిట్ చేయాల్సిందే. ప్రస్తుత సమాచారం ప్రకారం.. విలన్ మూవీకి పుష్ప కథకు ఎలాంటి పోలిక లేదని సినీవర్గాలు చెబుతున్నాయి. ఇలాంటి రూమర్స్ చూసి సుకుమార్ టీమ్ నవ్వుకుంటున్నారట. ఈ సినిమాను మైత్రి మూవీస్ వారు నిర్మిస్తున్నారు.

అందుకే ఇండియాకు రాను: పవర్ స్టార్ హీరోయిన్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన పులి(కొమరం పులి) సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీకి పరిచయమైంది బ్రిటిష్ బ్యూటీ నికిషా పటేల్. ఈ వయ్యారికి తెలుగు సినిమాతో తన ఫిల్మ్ కెరీర్ ప్రారంభించింది. కానీ ఫస్ట్ మూవీ పెద్దగా ఫేమ్ తేకపోవడంతో వరుసగా సినిమాలు చేసుకుంటూ పోయింది. మొత్తానికి తెలుగు తమిళ కన్నడ మలయాళం భాషల్లో కలిపి దాదాపు 30 సినిమాలకు పైగా నటించింది. అలాగే పలు సినిమాలు ఇప్పుడు షూటింగ్ దశలో ఉన్నాయట. నికిషా ప్రస్తుతం ఆమె పేరెంట్స్ తో లండన్ లో ఉంటుంది. ఇండియాలో గతేడాది కరోనా లాక్డౌన్ మొదలవక ముందే నికిషా లండన్ కు వెళ్ళిపోయింది. అక్కడే పలు కమర్షియల్ యాడ్స్ చేసుకుంటూ బిజీగా ఉంటుందట. అయితే తాజాగా ఓ మీడియా ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. నికిషా ఇప్పట్లో ఇండియాకు రానని తేల్చి చెప్పేసిందట. ఎందుకంటే ఇండియాలో కరోనా పరిస్థితి రోజురోజుకి భయంకరంగా మారుతుండటంతో ఆమె రానని చెప్పింది. అలాగే ప్రస్తుతం ఇండియాలో నికిషా ఫినిష్ చేయాల్సిన సినిమాలు చాలా ఉన్నాయని అవన్నీ ఫినిష్ చేయడానికి కరోనా ప్రభావం తగ్గిన వెంటనే వస్తానని చెప్పుకొచ్చింది. నికిషా కెరీర్ ప్రారంభించి పదేళ్లు దాటినా ఇంతవరకు ఏ భాషలో కూడా స్టార్ హీరోయిన్ స్టేటస్ అందుకోలేకపోయింది. అలాగే నేను ఇండియాకు ఇప్పట్లో రానంటే కొందరు సోమరి అంకితభావం లేదని కామెంట్ చేసారు. పర్లేదు అనుకోండి. ఎవరేమనుకున్నా ముందు ఆరోగ్యంగా ఉండటానికే ఇంపార్టెన్స్ ఇస్తానని చెబుతోంది. అయితే చివరిగా అమ్మడు నా ఫస్ట్ హోమ్ ఇండియానే అని చెప్పింది. అలాగే ఫస్ట్ టైం ఈ మధ్యకాలంలో పేరెంట్స్ తో వన్ ఇయర్ స్పెండ్ చేసానని చెబుతోంది. చూడాలి మరి త్వరలో ఏ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుందో..!

ఆ పరామర్శతో మనసు దోచిన బాలయ్య

నటసింహా నందమూరి బాలకృష్ణ షార్ట్ టెంపర్ గురించి కొన్నిసార్లు మీడియాలో కథనాలొచ్చాయి. కానీ ఆయనలోని మంచితనం గురించి అభిమానులతో కుశల ప్రశ్నల గురించి ఇతరులకు తెలిసింది తక్కువే. హీరో బాలకృష్ణ తన సీనియర్ అభిమాని కుమారుడు బళ్లారి బాలయ్య తో టెలిఫోన్ సంభాషణ ఆడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. బళ్లారి బాలయ్య పరిచయం అవసరం లేదు. ఆయన.. ఆయన కుటుంబం దశాబ్దాలుగా నందమూరి కుటుంబానికి నమ్మకమైన అభిమానులు. వాస్తవానికి బళ్లాయ బ్యాలయ్య తన స్టైలిష్ లుక్ తో నే బోలెడంత పాపులారిటీ సంపాదించారు. బాలయ్య లెజెండ్ లుక్ తో అతడు కనిపించి అభిమానుల్ని మురిపించారు. దురదృష్టవశాత్తు బళ్లారి బాలయ్య గత ఉగాది నుంచి అనారోగ్యానికి గురయ్యాడు. అతను ఏప్రిల్ 26 న తుది శ్వాస విడిచాడు. ఆ రోజు సాయంత్రం బాలయ్య తన అభిమానుల కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి తన ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. బళ్లారి బాలయ్యకు భార్య ఒక కుమారుడు ఉన్నారు. కుమార్తెలు అందరూ వివాహం చేసుకున్నారు. బల్లయ్య బళ్లారి బాలయ్య కొడుకు. సంతాపం తెలపడమే గాక కష్టంలో వారికి అండగా నిలుస్తానని బాలయ్య హామీ ఇవ్వడం అందరి హృదయాలను గెలుచుకుంటోంది. బాలయ్యలో ఈ కొత్త కోణం అందరినీ ఆకట్టుకుంది.

'వకీల్ సాబ్' కాంబోలో మరో సినిమా లేనట్లేనా..?



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సినిమాల్లోకి రీ ఎంట్రీ ఇవ్వాలని నిర్ణయించుకొని బ్యాక్ టూ బ్యాక్ ప్రాజెక్ట్స్ లైన్ లో పెట్టాడు. దీంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అయినప్పటికీ ముందుగా 'పింక్' రీమేక్ తో రావడం పట్ల నిరాశ చెందారు. అందులోనూ స్టార్ డైరెక్టర్ ని కాకుండా వేణు శ్రీరామ్ తో సినిమా కమిటవడం ఏంటని అందరూ ఆలోచించారు. అయితే 'వకీల్ సాబ్' విడుదలైన తర్వాత అభిమానుల అనుమానాలన్నీ పటాపంచలయ్యాయి. ఈ సినిమా విజయంలో కీలక పాత్ర పోషించిన వేణు శ్రీరామ్.. ఇందులో పవన్ ని ప్రజెంట్ చేసిన విధానానికి ఫ్యాన్స్ ఫిదా అయ్యారు. దీంతో వేణు ని పొగడ్తలతో ముంచెత్తుతూ పవర్ స్టార్ తో మరో సినిమా చేయాలని కోరుకున్నారు. ఈ నేపథ్యంలో వేణు శ్రీరామ్ తో మరో సినిమా చేయడానికి పవన్ రెడీ అయ్యారని.. తన కోసం మరో కథ రెడీ చేయాల్సిందిగా స్వయంగా వేణుతో చెప్పినట్లుగా టాక్ వచ్చింది. దీనికి తోడు 'వకీల్ సాబ్' సక్సెస్ మీట్ లో వేణు మంచి స్క్రిప్ట్ రెడీ చేస్తే మరో ప్రాజెక్ట్ కోసం పవన్ కళ్యాణ్ ని కలుస్తామని దిల్ రాజు చెప్పారు. దీంతో పవన్ – వేణు కాంబోలో వెంటనే రెండో సినిమా ఉంటుందని.. వచ్చే ఏడాది సెట్స్ పైకి వెళ్తుందని వార్తలు వచ్చాయి. అయితే మనకందిన సమాచారం ప్రకారం ప్రస్తుతానికి పవన్ మరే కొత్త ప్రాజెక్ట్ కి గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదట. ఇప్పటికే కమిట్ అయిన సినిమాలు పూర్తి చేసిన తర్వాతే కొత్తవాటి గురించి ఆలోచన చేస్తాడట. దీనిని బట్టి చూస్తే ఇప్పట్లో పవర్ స్టార్ – డైరెక్టర్ వేణు కాంబినేషన్ లో మరో సినిమా ఉండకపోవచ్చని సినీ వర్గాల్లో అనుకుంటున్నారు.

తండ్రికి తగ్గ తనయుడు అనిపించుకునేందుకు మరో ప్రయత్నం



టాలీవుడ్ లో 1980 90 సినిమాల్లో అత్యధికంగా కనిపించిన విలన్ రావు గోపాల్ రావు. విలనిజంకు మారు పేరు.. విలన్ గా అద్భుత నటన కనబర్చిన నటుడు రావు గోపాల్ రావు. ఆయన సాటి మరెవ్వరు లేరు అనడంలో సందేహం లేదు. ఆయన నట వారసుడిగా ఎంట్రీ ఇచ్చిన రావు రమేష్ కూడా విలక్షణ నటుడు అని పేరు తెచ్చుకునేందుకు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నాడు. విలన్ గా క్యారెక్టర్ ఆర్టిస్టుగా ఆయన చేసిన సినిమా ఇప్పటికే ఆయన మంచి నటుడిగా పేరు తీసుకు వచ్చాయి. ఆయన తండ్రి స్థాయిని అందుకోవడం కోసం తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నాడు. తండ్రికి తగ్గ తనయుడు అనిపించుకునేందుకు మహా సముద్రం సినిమాలో పెద్ద ప్రయోగమే చేయబోతున్నాడు. శర్వానంద్ హీరోగా సిద్దార్థ్ కీలక పాత్రలో నటిస్తున్న మహా సముద్రం సినిమా లో రావు రమేష్ చాలా విభిన్నంగా కనిపించబోతున్నాడట. కథ డిమాండ్ మేరకు రావు రమేష్ ను దర్శకుడు గూని వాడిగా చూపించబోతున్నాడట. రావు రమేష్ పాత్ర సినిమాకు ప్రత్యేకంగా నిలుస్తుందని అంటున్నారు. రావు రమేష్ ఈ పాత్రతో నటుడిగా మరో మెట్టును ఎక్కడం ఖాయం అంటున్నారు. వరుసగా సినిమాల్లో నటిస్తున్న రావు రమేష్ మూస పాత్రల్లో కనిపిస్తున్నాడు అని విమర్శించే వారికి ఈ పాత్ర సమాధానంగా నిలుస్తుందని ఆయన సన్నిహితులు అంటున్నారు. ఆర్ ఎక్స్ 100 సినిమా తో దర్శకుడిగా విమర్శకుల ప్రశంసలు దక్కించుకున్న అజయ్ భూపతి ఈ సినిమా కు దర్శకత్వం వహిస్తున్నాడు. దాదాపు రెండేళ్ల పాటు ఈ సినిమా స్క్రిప్ట్ పై వర్క్ చేశాడు. ప్రతి పాత్రను సన్నివేశంను అత్యంత జాగ్రత్తగా ప్లాన్ గా అజయ్ రెడీ చేశాడని అంటున్నారు. ఆర్ ఎక్స్100 సినిమాకు పూర్తి విభిన్నంగా ఉండే ఈ సినిమా చాలా ప్రత్యేకంగా ఉండి మాస్ ఆడియన్స్ తో పాటు ఫ్యామిలీ ఆడియన్స్ ను కూడా ఆకట్టుకుంటుందని అంటున్నారు. ఈ సినిమా లోని గూని వాడి పాత్ర తో రావు రమేష్ తండ్రికి తగ్గ తనయుడు అనిపించుకోవడం ఖాయం అంటూ మేకర్స్ నమ్మకంగా చెబుతున్నారు.

ఎవరెవరికి డేట్స్ ఇస్తావ్ తారక్..!

యంగ్ టైగర్ ఎన్టీఆర్ వరుసగా ఐదు విజయాలు అందుకుని మంచి ఫార్మ్ లో ఉన్నాడు. ప్రస్తుతం దర్శకధీరుడు రాజమౌళి దర్శకత్వంలో 'ఆర్.ఆర్.ఆర్' సినిమాలో నటిస్తున్నాడు. ఈ సినిమాతో తారక్ క్రేజ్ పాన్ ఇండియా స్థాయికి పెరిగిపోనుంది. ఈ నేపథ్యంలో తన మార్కెట్ విస్తరించుకునే దిశగా తదుపరి సినిమాల ఎంపికలో జాగ్రత్తగా వ్యవహరించాడు. అయితే ఎందుకో ఆర్.ఆర్.ఆర్ తర్వాత ఎన్టీఆర్ చేయబోయే సినిమా విషయంలో క్లారిటీ మిస్ అయింది. త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో హాసిని అండ్ హారిక ఎంటర్టైన్మెంట్ బ్యానర్ లో ఓ సినిమాకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు తారక్. మరికొన్ని రోజుల్లో సెట్స్ పైకి వెళ్తుందని అనుకుంటుండగా.. త్రివిక్రమ్ సినిమా లేదని క్లారిటీ ఇచ్చేసి.. కొరటాల శివతో సినిమా చేస్తున్నట్లుగా మరో క్లారిటీ ఇచ్చాడు. ఎన్టీఆర్ ఆర్ట్స్ – యువసుధ ఆర్ట్స్ బ్యానర్లపై పాన్ ఇండియా లెవల్ లో ఈ సినిమా రూపొందనుందని ప్రకటించారు. అయితే ఇప్పుడు మరో డైరెక్టర్ కి ఓకే చెప్పినట్లు టాక్ వినిపిస్తోంది. 'ఉప్పెన' సినిమాతో సక్సెస్ అందుకున్న దర్శకుడు బుచ్చిబాబు చెప్పిన లైన్ ఎన్టీఆర్ కి తెగ నచ్చేయడంతో సినిమా చేయడానికి అంగీకరించినట్లుగా ఫిలిం సర్కిల్స్ లో టాక్. బుచ్చిబాబు ప్రస్తుతం ఫైనల్ స్క్రిప్టును రెడీ చేసే పనిలో బిజీగా ఉన్నాడని.. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ లో ఈ సినిమా ఉంటుందని ప్రచారం జరుగుతోంది. దీంతో ట్రిపుల్ ఆర్ తరువాత ఎన్టీఆర్ నుంచి రాబోతున్న సినిమా మీద క్లారిటీ లేకుండా పోయింది. ఇకపోతే 'కేజీఎఫ్' దర్శకుడు ప్రశాంత్ నీల్ – కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ వంటి వారు కూడా ఎన్టీఆర్ తో సినిమాలు చేయడానికి స్క్రిప్టులు పట్టుకొని రెడీగా ఉన్నారు

యూవీ క్రియేషన్స్ బ్యానర్ లో నితిన్ సినిమా..?

యూత్ స్టార్ నితిన్ ఈ ఏడాది ఇప్పటికే రెండు సినిమాలు రిలీజ్ చేసి ఫుల్ స్పీడ్ లో ఉన్నారు. ప్రస్తుతం మేర్లపాక గాంధీ దర్శకత్వంలో "మ్యాస్ట్రో" అనే సినిమా చేస్తున్నాడు. ఇది హిందీలో సూపర్ హిట్ అయిన 'అంధాదున్' చిత్రానికి తెలుగు రీమేక్. రాజ్ కుమార్ ఆకెళ్ల సమర్పణలో శ్రేష్ఠ మూవీస్ బ్యానర్ పై ఎన్.సుధాకర్ రెడ్డి – నికిత రెడ్డిలు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అన్నీ అనుకున్నట్లు జరిగితే జూన్ లోనే ఈ సినిమా విడుదల కానుంది. ఇకపోతే చైతన్య కృష్ణ దర్శకత్వంలో 'పవర్ పేట' అనే సినిమాకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని తెలుస్తోంది. ఈ క్రమంలో తాజాగా నితిన్ మరో ప్రాజెక్ట్ కి ఓకే చెప్పాడని టాక్ వినిపిస్తోంది. ఒకవైపు పాన్ ఇండియా ప్రాజెక్ట్స్ మరోవైపు మీడియం రేంజ్ సినిమాలు తీస్తూ ఫుల్ ఫార్మ్ లో ఉన్న యూవీ క్రియేషన్స్ బ్యానర్ లో నితిన్ హీరోగా ఓ మూవీ చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయట. అయితే ఈ ప్రాజెక్ట్ కి ఇంకా డైరెక్టర్ ఫిక్స్ అవ్వలేదని తెలుస్తోంది. 'యాత్ర' ఫేమ్ మహి వి. రాఘవ్ దర్శకత్వంలో ఉండొచ్చని అంటున్నారు. కాకపోతే మహి రాసుకున్న స్టోరీలో ఇద్దరు హీరోలు ఉంటారట. దొరికితే దొంగ దొరక్కపోతే దొర మాదిరి స్టోరీ లైన్ తో ఈ కథను మహి సిద్ధం చేసుకున్నాడట. మరి దీనికి నితిన్ నుంచి ఎలాంటి స్పందన వస్తుందో చూడాలి. మహి కాకపోతే వెంకీ కుడుముల లేదా మళ్ళీ మేర్లపాక గాంధీ లనే నితిన్ కోసం యూవీ టీమ్ సెట్ చేసే అవకాశాలు ఉన్నాయని టాక్ నడుస్తోంది.

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989